నాలుగు వేజీలు అణా రెండు పైసలు

గోలకొండ దిన పత్రిక
చందా వివరములు
సంవత్సరం చందా రు. 30-0-0
ఆరు మాసముల చందా రు. 15 8-0
మూడు మాసముల చందా రు. 8-0-0
విడి పత్రిక 0-1-4
మే నే జ రు
గోలకొండ పత్రిక హైదరాబాదు- (ద)

గోలకొండ పత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైదరాబాద్ 17—10—52 శుక్రవారం

రిజిస్టర్డు నెం. 45 ★ సంపాదకుడు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. ★ సంపుటము 5
స్థాపితము 1925 సంచిక 232

కొలదిపోతులే యున్నవి
కాలుద్దాల చట్టప్రకారము తీసికొన వలసిన రసీదు పుస్తకములు.
వెల ఒక పుస్తకము (25 రసీదులు)
రూ. 1-0-0 మాత్రము-

పోలీసుకాల్పుల విచారణలోకన్నపాఠశాలల హెడ్మాస్టర్లసాక్ష్యం

తమ విద్యార్థులెవరూ సమ్మెదారులతో కలవలేదని వివరణ

తిరిగి ప్రత్యేక విచారణ సోమవారానికి వాయిదా

హైదరాబాద్, అక్టోబరు 16

ముల్కీఉద్యమ సందర్భంలో నగరంలో గత నెల 3, 4 తేదీల్లో జరిగిన పోలీసుకాల్పుల విచారణను జస్టిసు శ్రీ జగన్మోహనరెడ్డి నేడు ప్రారంభించి కొందరి విచారణ అనంతరం సోమవారానికి వాయిదావేశారు.

అడ్వకేట్ జనరల్ వి. రాజారామయ్యార్ మదర్సేఆలియా ప్రిన్సిపాల్ ఎ. ఎం. పోతకాను విచారించారు. పోతకాను చెప్పిన దిలా ఉంది:

ఆగస్టు 29 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు దాదాపు 200 మంది విద్యార్థులు స్కూలుభవనాల్లో బొరబడి పాఠశాల మూసివేయాలని కోరారు. తమతో విద్యార్థులు చేరేందుకు వీలుగా బెల్లు మోగించాలని వారన్నారు- విద్యార్థులతో విచారిస్తానని వారితో ఆయన చెప్పాడు- మదర్సేఆలియావిద్యార్థులు సమ్మెదారులతో చేరడానికి నిరాకరించారు- తులోగా బయటి విద్యార్థులు లోన ప్రవేశించి దమ్ము ఉ బల్లలు తల్లకిందులుచేశారు- ఒకటేసారి బల్ల, రెండుకుర్చీలు విరగగొట్టబడ్డాయి- పూలకుండీలుకూడా బద్దలు కొట్టబడ్డాయి 60 పూలకుండీలు చెడిపోయాయి. సమ్మెదారులు లెబ్బరాళ్ళతో కొట్టడంవలన కాగా పాఠశాలవిద్యార్థులు పారిపోయారు. ఎల్ కాంగ్రెస్ కార్యదర్శియైన ముల్కీ ఉద్యమాన్ని ప్రారంభించాడని తెలిసారు. పిమ్మట వరంగల్ విద్యార్థులు సమ్మెమొదలెట్టారు. శ్రీ పార్థసారథి ముల్కీ ఉద్యమాన్ని ప్రారంభించిన వరంగల్ కాంగ్రెస్ కార్యదర్శి పేరు చెప్పలేదు. ఆనందర్భంలో వరంగల్ లో 300 మంది ఉపాధ్యాయుల్ని శ్రీ పార్థసారథి ట్రాన్సుఫరు చేసిన విషయం ప్రస్తావించినదీ లేనిదీ తనకు జ్ఞప్తికి లేదు పోతకాను తన సాక్ష్యంలో అన్నాడు. ముల్కీఅన్నా ప్రాధాన్యంతో గైరుముల్కీల పిల్లలకు పాఠశాలలో సీట్లిస్తున్నారని ఆతడు ఆరోపించలేదు. వరంగల్ లో విద్యార్థి ఉద్యమం గురించిమాట్లాడుతూ శ్రీ పార్థసారథి కాంగ్రెసును విమర్శించలేదు. కాంగ్రెస్ కార్యదర్శిపై ఆరోపణలు వినిపిస్తుండగా ఎవరో అతనిని అపారు, ఎందుకాపారో పాక్షికి తెలుసు లేదు.

కమ్యూనిస్టు పార్టీ తరఫున వాదిస్తున్న గులాంపంజతకా పాక్షి ప్రశ్నలు వేసిన హెడ్మాస్టర్ల సమావేశంలో బోలారం హాయి స్కూలు హెడ్మాస్టరుమాట్లాడుతూ కాంగ్రెస్ వాదులు విద్యార్థుల్ని సమ్మెకుపోత్సహించారని చెప్పినట్లు తనకుజ్ఞాపకంలేదని పాక్షి చేరి చెప్పించాడు: పీపుల్స్ డెమోక్రాటిక్ ఫ్రంట్ తరఫున శ్రీ ఎ-ఎం- దేశముఖ్ పాక్షిని విచారించగా ఆతడు తనతో సమ్మెదారు లెవరూ అభ్యంగా ప్రవర్తించలేదని తెలిపాడు.

కోర్టువారికి సమాధాన మిస్తూ మదర్సేఆలియా ప్రిన్సిపాల్ పోతకాను సెప్టెంబరు 1లో 2వ తేదీనో విద్యార్థులుప్రదర్శనలు చేయకుండా చూడాల్సిందని పోలీస్ కమీషనర్ నుండి తనకు లేఖవచ్చిందనీ హెడ్మాస్టర్ల సమావేశంలో సిటీ కళాశాల ప్రిన్సిపాల్ రాంలాల్ మాట్లాడుతూ సమ్మెదారులు సిటీకళాశాలలో ప్రవేశించి భవనంపై రాళ్ళుకర్రలూనీ తన విద్యార్థుల ఎదురు తిరుగకుండా తనకు లొంగేఉన్నారని ఆయనసమ్మెదారులకద్దక వెళ్ళేవరికి బాళ్ళుకాళ్ళు పాకేశారని తిరిగి తానూ వెనుకకుమళ్ళగానే వాళ్ళుతిరిగి రాళ్ళు తీసుకున్నారనీ ఆయన చెప్పాడని వివరించాడు.

పోతకాను పిమ్మట సెయింట్ జార్జి స్కూలు ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఫిలిప్స్ విచారించబడ్డాడు. ఆగస్టు 29న దాదాపు 4 వేల మంది విద్యార్థులు తన స్కూలుకు వచ్చారని కాని తర్వాత చెదరిపోయినారనీ ఎటిసంఘటనా జరుగలేదని చిన్న పిల్లలు ప్రదర్శనలవల్ల భయభ్రాంతులవుతారని తాను పాఠశాల మూసివేశానని ఆమన్నాడు 2 వేల మంది సమ్మెదార్లు పాఠాత్తుగా స్కూలులోకి జొరబడి పరీక్షలు జరుగుతున్నప్పటికీ క్లాసుగదుల్లోకి వచ్చేశారనీ తమతో బాటు చిన్న పిల్లల్నికూడా తెచ్చుకోడం బబుబులేదని తాను ఒక రిద్దరు సమ్మెదారులకు చెప్పాననీ తన ఉత్తరాలు తెలిసినంతవరకు తన స్కూలు విద్యార్థులెవ్వరూ సమ్మెదారులతో కలవలేదనీ కింగ్ కోఠి రోడ్డు వైపునుండి స్కూలువైపు రాళ్ళుపడ్డంవల్ల గాజు తలుపులూ కిటికీలు బద్దలయ్యాయని ఆయన తెలిపాడు-

(క్రాస్ పరీక్షలో ఆయన సమ్మెదారుల్లో కొందరు ప్రయిమరీ మిడిల్ స్కూళ్ళకువెళ్ళిన వారు నాన్నరని అన్నాడు-

చలపురా ప్రయిమరీ స్కూల్ హెడ్మాస్టరు ఎ. ఆర్- కృష్ణరావు కూడా విచారించబడ్డాడు- తొమ్మిది నుండి 29 సంవత్సరాలవరకు వయస్సుగల 3, 4 మందలకుంది విద్యార్థులువచ్చి తనను స్కూలు మూయమని అడిగారని తెలిపాడు- తన స్కూల్లో చిన్నపిల్లలున్నారనీ వారిక్షేమానికి తాను బాధ్యుడననీ ఆతడు చెప్పినప్పటికీ నుంపు వినక కొందరు లోనికి వెళ్ళి బెల్లుకొట్టారనీ కొందరు క్లాసుగదుల్లో చొరబడ్డారనీ రాళ్ళు విసవబడ్డాయనీకూడా ఆతడన్నాడు.

పిమ్మట ఆల్ సెయింట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ విచారింపబడ్డాడు- ఆగస్టు 29 న కొందరు విద్యార్థులువచ్చి స్కూలుమూయమని అడుగగా ఆయన హాయిస్కూల్ మిడిల్ స్కూల్ కెక్షన్లు మూసేస్తానని ప్రయిమరీ సెక్షన్ మాత్రం పనిచేస్తుందని తెలిపాడట- కొన్ని పూలకుండీలుపగలకొట్టబడ్డాయి- మరున్నాడుకూడ అలాగేజరిగింది మళ్ళీపూలకుండీలు కొన్ని పగిలాయి. ఆస్కూలువిద్యార్థులెవరూ సమ్మెదారులతో చేరలేదు.

విద్యామంత్రి ఏర్పాటుచేసిన సమావేశానికిముందు మరో సమావేశంజరిగి దానికి పందమంది హాజరయ్యారు. సమస్యనుగూర్చి ఎక్కువగా మాట్లాడడంజరిగితే విచారణ ఆలస్యమవుతుందనికి చిన్నకమిటీ ఏర్పాటు మెరుగని పాక్షి అన్నాడు సూచించాడట. తర్వాత చిన్నకమిటీ సమావేశమైంది విద్యామంత్రి అధ్యక్షత వహించారు. చర్చను సాగించాల్సిందిగా పాక్షి కోరబడ్డాడు. ప్రిన్సిపాల్ విద్యార్థుల తలిదండ్రులతో మాట్లాడాలని పాక్షి సూచించాడు- ఉత్తర సర్కిల్ లోని సంస్థల అధినేతలు లందరూ సైన్లూ సైయిల్ చేయబడిన విజ్ఞప్తులుఆయన పంపాడు- మొదటి మీటింగ్ లో వరంగల్ సంగతులు ఒకయమాట్లాడాడుగాని ఆయనకు ఎవరైనా మధ్యలో అడ్డారో లేదో తనకుజ్ఞాపకంలేదని పాక్షి అన్నాడు.

దారుల్ ఉలూం హాయిస్కూల్ ప్రిన్సిపాల్ నూరుల్ హాసన్ తనస్కూలుకు సమ్మెదారులుగా పిల్లలను ఇంటికి పంపివేసిన తానుస్కూలుమూసివేశానని ఎటి సంఘటనా జరుగలేదనీ తీవ్ర సంఘటనలు జరుగవచ్చునన్న అనుమానంతో తాను స్కూలు మూసివేశానని విచారించగా తెలిపాడు. తరతరనని అఖిల హాయిద్రాబాద్ విద్యార్థి యూనియన్ తరఫున న్యాయవాది అతవురు రహమాన్ క్రాస్ పరీక్ష చేశాడు- ఈ సందర్భంలో నూరుల్ హసన్ ప్రదర్శనల్లో విద్యార్థులను పాల్గొనద్దని కోరాల్సిందిగా కాలేజులకుముందే తనకు ఆదేశాలు వచ్చాయనీ ఎట్టి సంఘటనలు గాని జరుగుతాయని అనుమానం వేస్తే దర్వాజలు తీసుకోవలసిందిగా హెడ్మాస్టర్లకు హెచ్చరికలు వచ్చిందని కాలేజులకుముందు హెడ్మాస్టర్ల సమావేశం జరిగిందనీ దీని డివిజనల్ యిన్సుపెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఏర్పాటు చేశాడు కాని విద్యామంత్రి యితర అధికారులూ దీనికి హాజరు కాలేదనీ తర్వాత మీటింగ్ లో విద్యామంత్రి, విద్యాశాఖ కార్యదర్శి, పబ్లిక్ యిన్స్ట్రక్షన్ డైరక్టర్లు పాల్గొన్నారనీ తెలిపాడు. శ్రీపార్థసారథి వరంగల్ లో అలజడులకుముందు ఎలా వ్యాఖ్యానించిందో వివరించారట. అక్కడి కాంగ్రెస్ కార్యదర్శి పార్థసారథిని ఒక జాతీయ తీవ్రవాది అని అభివర్ణించాడట. ఇలాంటి ప్రచారమే పూనికతో ఉపాధ్యాయులు తాము విద్యార్థులను పట్టుకొంటూ ఊరేగులాడడంలోగలఆవశ్యకతను వివరించడం జరుగగలదు. ఈ రకమైన రాజకీయాలు విద్యార్థుల విజ్ఞానంలోస్థాయిలోపించింది. విద్యాబోధనలోఉన్నత స్థాయిని అదర్శంగా పెట్టుకోవాలని ఉపాధ్యాయులను కోరడం అవసరం అని శ్రీ వెల్లోడి అభిప్రాయపడ్డారు.

పాఠశాలలకోసం పాఠశాలల్లోబోధనా భాష విషయమై ప్రస్తావించి ఆయన కొంతవరకు బోధనాభాషలుగా ప్రాంతీయ భాషలు ఉండాల్సిన అవసరం ఉందనీ మద్రాసు, హైదరాబాద్ లవంటిబహుభాషాప్రాంతాల్లో యితర భాషలవారికి కష్టం కలుగకుండేటట్లు ఒకే ఒక ప్రాంతీయ భాషను విద్యామంత్రి కోరినట్లు తనకు జ్ఞాపకముందని నూరుల్ హసన్ అన్నాడు. సెప్టెంబరు 3, 4 తారీఖుల్లో తన స్కూలు విద్యార్థులెవరూ గాయపడలేదని నూరుల్ హసన్ తెలిపాడు. తాను వరంగల్ లో 20 మంది టీచర్లను ట్రాన్సుఫరు చేశానని పిడిఎఫ్ మోపించిన ఆరోపణ నిరాధారమని ఆయన కోర్టులో పార్థసారథి తెలిపినట్లు కూడా పాక్షి వివరించాడు.

మరికొందరు సాక్షుల విచారణ అనంతరం కోర్టు సోమవారానికి వాయిదా పడింది. (ఎ.ఎన్.ఎస్.)

బోధనా భాషాసమస్య

బహుభాషా రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషలు బోధనా భాషలు కావడం కష్టసాధ్యమని వెల్లోడి

హైదరాబాదు, అక్టోబరు 16

విదేశాల్లో అధ్యాపకవృత్తి స్వస్వతంత్రమైన స్వయం సిద్ధమైనదనీ ప్రభుత్వంగాని ఏ ప్రజా సంస్థగానీ ఆధ్యాపకవృత్తిలో జోక్యం కల్పించుకోదనీ యీ సాయంత్రం నిజాం కళాశాల ఆధ్యాయినీయోనియన్ పార్లమెంటు ప్రారంభిస్తూ స్టేటు కౌన్సెలర్ శ్రీ యం. పి. వెల్లోడి అభిప్రాయాన్ని వెల్లడించారు. అధ్యాపక వృత్తిపట్ల జోక్యం కలిగించుకోవాలని భారత దేశంలో ప్రజలు, ప్రభుత్వము, విశ్వవిద్యాలయాలు కోర్కెలు వెల్లడిస్తున్నాయని ఆయన అన్నారు.

విద్యార్థులూటీచర్లూ అతిసన్నిహితంగా మెలిగేపరిస్థితులు కల్పించబడాలనీ ఆయన అన్నారు. తన చదువు కొనసాగించాల్సిన అన్ని పాఠశాలలోనూ బోధనాభాష ఇంగ్లీషేనని అయినప్పటికీ అప్పటివారు ప్రాంతీయ భాషా పండితులు [illegible] పుస్తకాల్లో విజ్ఞానాన్ని ఆర్జిస్తున్న వారి స్థాయిలోనే ఉండేదని శ్రీ వెల్లోడి అన్నారు.

విద్యాబోధనా స్థాయి తగ్గిందన్న విమర్శనుగురించి ప్రస్తావించి శ్రీ వెల్లోడి తాను విద్యార్థిగా ఉన్నప్పుడు కూడా యిట్టివిమర్శను వినిఉన్నాననీ బోధనస్థాయి తగ్గలేదనడంగాని విమర్శకులు తమ భారతా పరిస్థితుల్ని విపులీకరించాలని అన్నారు. విద్యాబోధనాస్థాయి విద్యార్థులు అధ్యాపకులమీదనే కాక విద్యా విధానానికి బాధ్యత వహించేవారిమీద కూడా ఆధారపడిఉంది. గత 30 సంవత్సరాలనుండి పరీక్ష సమయాల్లో తీవ్రమైన పరిశీలనలు ఉంచబడుతున్నందున బాధ కలవారే అనేకచోట్ల విమర్శిస్తున్నారు. తప్పిపోయినవారి సంఖ్య అంతఎక్కువగా ఉండరాదని ప్రతియేటా విమర్శకులు తూనే ఉంటారు. ఇలాంటిప్రచారమే పూనికతో ఉపాధ్యాయులు తాము విద్యార్థులను పట్టుకొంటూ ఊరేగులాడడంలోగలఆవశ్యకతను వివరించడం జరుగగలదు. ఈ రకమైన రాజకీయాలు విద్యార్థుల విజ్ఞానంలోస్థాయిలోపించింది. విద్యాబోధనలోఉన్నత స్థాయిని ఆదర్శంగా పెట్టుకోవాలని ఉపాధ్యాయులను కోరడం అవసరం అని శ్రీ వెల్లోడి అభిప్రాయపడ్డారు.

పాఠశాలలకోసం పాఠశాలల్లోబోధనా భాష విషయమై ప్రస్తావించి ఆయన కొంతవరకు బోధనాభాషలుగా ప్రాంతీయ భాషలు ఉండాల్సిన అవసరం ఉందనీ మద్రాసు, హైదరాబాద్ లవంటిబహుభాషాప్రాంతాల్లో యితర భాషలవారికి కష్టం కలుగకుండేటట్లు ఒకే ఒక ప్రాంతీయ భాషను బోధనాభాషగా స్వీకరించడం గాని లేనపక్షాన విశ్వవిద్యాలయంలోఅన్ని ప్రాంతీయ భాషల్ని బోధనాభాషలుగా పరిగ్రహించడం కాని కష్టసాధ్యం. డాక్టర్ సి. వి. రామన్ డాక్టర్ రాధాకృష్ణవంటి మేధావుల్ని తయారు చేయగలిగిన బోధనాభాషలో యిప్పుడు లోపముందని అని ఆయన ప్రకటించారు. గత 30 సంవత్సరాలనుండి ఉపాధ్యాయులకుపిల్లలకు మధ్యగల భేదం మరింత విస్తృతమైంది. విద్యార్థులు అభివృద్ధికావాలంటే యీ తేడాపోయి విద్యార్థులూ ఉపాధ్యాయులూ దగ్గరకు రావాలి అభిప్రాయపడ్డారు అన్నారు.

ప్రయివేటు బస్సు రూట్లు

నేడు హోం మంత్రిచే ప్రారంభం

హైదరాబాద్ అక్టోబర్ 16

ఎన్నాళ్ళనుండో ప్రభుత్వం ఎట్టి నిర్ణయ మూ తీసుకోకుండా ఉన్న బస్సురూట్లు కొన్నింటిని యీ సారు ప్రయివేటు బస్సులవారికి యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

రోడ్ ట్రాన్సుపోర్టు శాఖఆధ్వర్యం వహిస్తున్న హోం మంత్రి శ్రీ దరంబరావు బిందూ యీ బస్సురూట్లను అక్టోబరు 19 వ సాయింత్రం ఆఫర్ ల్ గంజ్ లోని స్టేట్ లైబ్రరీ గ్రౌండ్స్ లో ప్రారంభిస్తారు.

ఈ ప్రయివేటు బస్సురూట్లు: కాచిగూడా స్టేషన్, జామై ఉస్మానియా మీదుగా సికింద్రాబాద్ స్టేషన్ నుండిఅఫజల్ గంజ్; దారుల్ షఫా, మీర్ జుమ్లా టాంక్ ల మీదుగా అఫజల్ గంజ్ నుండి చంద్రాయణగుట్ట వై. యం.సి. ఏ మీదుగా బషీర్ బాగ్ నుండి కాచిగూడా, లిబర్టీ టాకీస్, లింగంపల్లి గార్డెన్స్ మీదుగా బషీర్ బాగ్ నుండి కాచిగూడా,

భూసంస్కరణలకు అతి ప్రధాన కృషి

భూసమస్యా పరిష్కారం త్వరలో సాధ్యపడగలదని శ్రీ చెన్నారెడ్డి విశ్వాసం

హైదరాబాద్, అక్టో 16

"స్వయంగా దున్నకుండా ఎక్కడో ఉండి పొలాలు కౌలుకిచ్చే పద్ధతికి ప్రస్తుతం తావులేదు. ఆ విధానానికి ప్రస్తుత సమాజంలో సమర్థన లేదు. పద్ధతి పోవాల్సిందే. కాని దానికి బదులు ఏర్పడేకొత్త పద్ధతి చక్కగా పర్యాలోచించి పిమ్మట అమలు జరుపబడాలి." అని పల్లయి మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నిన్న సాయింత్రపు కళాశాల విద్యార్థుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఉద్ఘాటించారు.

శ్రీ చెన్నారెడ్డి తన ఉపన్యాసంలో యిలా అన్నారు:

"మనం సమాజపరంగా మాట్లాడేట్లయితే ఒక భూస్వామిత్వాన్నితొలగించడంలోనేగాక అన్ని రంగాల్లో అట్టి మార్పునే అభిలషించాలి. ప్రతివారికి ఉండవలసిన భూమిగరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించేప్పుడు వేసిక్ హోల్డింగ్ మున్నగు విషయాలు కూడా నిర్ణయించబడాలి. వేసిక్ హోల్డింగ్ అన్నది జిల్లా జిల్లాకు, తాలూకా తాలూకాకు, గ్రామగ్రామానికీ మారుతూవస్తుంది. ఇంటర్మీడియరీ హోల్డింగ్ అన్నది లేకుండాపోతుంది. ఈ విషయాలన్నీ సశాస్త్రీయంగా పర్యాలోచించబడాలి. ప్రతి కుటుంబానికీ ఆదాయపు గరిష్ఠ ప్రమాణం ఎంతని నిర్ణయించబడుతుంది? వ్యావసాయిక సంస్కరణలకు రాజకీయ మానసిక తత్వప్రాబల్యముంది. కాని వ్యావసాయిక ఆర్థికోత్పత్తి వృద్ధికూడ మనకు అతి ప్రధానమైనది.

భారతదేశము తత్రాపి హాయిద్రాబాద్ లకు గొప్ప విప్లవసేవ్యముంది. విప్లవ పంథానుపరించి మనం సాధించిన విజయాలకు మనం నేటికీ గర్వించాలి. విప్లవమంటే హింసకాదు. రక్తపాతంకాదు. మానవ చరిత్రలో భారతదేశపు అహింసావిప్లవం అత్యుత్తమమైనది. కారణాలు బలంతోనైనా వాటిని అమలుజరపడం మున్నగు అంశాలుతేరు, ప్రభుత్వం సరైన విధానాన్ని అమలు జరుపడానికి తంపెడుతున్నది. కాని ఆచార్య వినోబా భావే ప్రారంభించిన భూదానయజ్ఞానికి నైతికస్థాయి, త్యాగము, విశ్వకూనపరేసు మూలసూత్రాలు- భూసమస్యలకు భూదానయజ్ఞమే పరిష్కారమార్గం కాక పోయినప్పటికీ యిది అభివృద్ధికివస్తే అన్ని యితర సంస్కరణల్ని విజయవంతం కావిస్తుంది. భూసంస్కరణలు అతిక్లిష్టమైనవి ప్రధానమైనవి కూడా. ఈ సంస్కరణలు వినాజాలతో సాధింపబడేవి కావు. భారత ప్రభుత్వము రాష్ట్రప్రభుత్వాలు యీ సమస్యను పరిష్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నా విశ్వాసం."

రోజంతా వివిధ కార్యాలయాల్లో పనిచేసి యిలా పోర్టేరు కార్యక్రమాల్లో ఉత్సాహం చూపగలిగిన హాయింత్రం కళాశాలల విద్యార్థుల్ని శ్రీ చెన్నారెడ్డి ప్రశంసించారు. హాయింత్ర కళాశాల ప్రిన్సిపాల్ వయ్యదలీ అక్బర్ అభినందన సమర్పణ. జాతీయగీతాలాపనలతో సమావేశం ముగిసింది. (ఎ.ఎన్.ఎస్)

క్షామనిధి

పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని రాజాజీ సూచన

మద్రాసు, అక్టో 16

పంచవర్ష ప్రణాళిక సుసాయిదాలో రాయలసీమ మున్నగు ప్రదేశాల పరిస్థితి తట్టుకోడానికి వీలుగా క్షామ నిధిఅని ఏర్పాటుచేస్తే ఆ నిధిమండి ధన వినియోగం జరుగవచ్చునని మద్రాసు ముఖ్యమంత్రి సి- రాజాగోపాలాచారి ప్రధానంగా కోరినట్లు ఢిల్లీ ఆర్థికమంత్రుల సమావేశానికి వెళ్ళితిరిగిన మద్రాసువ్యాపారవన్నుల శాఖమంత్రి ఎస్-బి-పి పట్టాభిరామారావు వెల్లడించాడు.

ఆర్థిక మంత్రుల సమావేశంలో అమ్మకంపన్ను, వినోదపు పన్నుల పై పర్చజు జనసాయిన్ పెట్టుకుంటూ అమ్మకంపన్ను ఉంచడానికి త్వరపడితే రాష్ట్రాలు అమలు పరచరాదని రాష్ట్రాల ఆర్థికమంత్రులు సూచించాలనీ సమావేశమైనవారి కోర్కెపై రాజాజీ చర్చ ప్రారంభించారనీ చివరకు ఆ మేమ్యాక్షిగానికోసే వారుగాని అమ్మకంపన్నును ఎగవేయు ప్రయత్నించరాదని తేల్చబడిందనీ శ్రీ పట్టాభిరామారావు తెలిపారు.

(యు.పి.ఐ)

బ్రిటన్‌తో ఇరాన్ సంబంధాలతెగత్రెంపులు

తప్పని సరిఅయిందని ఇరాన్ ప్రధాని ముసాదిక్ ప్రకటన

హేగ్, అక్టోబరు 14

బ్రిటన్ తో రాయబార సంబంధాలను ఇరాన్ తెగత్రెంపులు చేసుకోవలసివచ్చిందని ఇరాన్ ప్రధాని మోసాదిక్ నేడు ప్రకటించాడు. ఈ ప్రకటనకు ముందు మోసాదిక్ తన అభిప్రాయాల్ని తెలుపడానికి ఇరాన్ పాను కలుసుకున్నాడు-

ఇరాన్ పట్ల బ్రిటన్ విధానానికి ఫలితంగా ఇరాన్ బ్రిటన్ తో రాయబార సంబంధాల్ని తెగత్రెంపులు చేసుకోవలసి వచ్చిందని హేగ్ రేడియోనుండి ఇరాన్ పార్లమెంటుకు సందేశమిస్తూ మోసాదిక్ నేడొక ప్రసంగం కావించాడు. ఇటీవలగా ఇరాన్, బ్రిటన్ దేశాలసంబంధాలు చెడిపోయాయని ప్రస్తుతం రాయబార సంబంధాలు తెగత్రెంపులైనా యిరు దేశాలమైత్రీ లోపిందదనీ మోసాదిక్ అన్నాడు-

మోసాదిక్ నిర్ణయంపట్ల బ్రిటన్ రాజకీయ వర్గాలవారు విచారాన్ని వెల్లడిస్తూ యీ రాయబార సంబంధాల తెగత్రెంపులవల్ల అంతర్జాతీయ వ్యవహారాలపై ప్రభావం పడగలదని అభిప్రాయాన్ని వెల్లడించారు. సంబంధాల తెగత్రెంపుల వల్ల సూయెజ్ సమస్య పరిష్కారం దగ్గరపడగలదని భావించరాదని అధికారవర్గాలు తెలుపుతున్నాయి- మోసాదిక్ ఉద్రేకపడి పరిస్థితుల్ని క్లిష్టం పరిచి పరిష్కారమార్గాన్ని క్లిష్టం చేయడం కాని నా ఇంకా సూయెజ్ సమస్య పరిష్కారమునకు అవకాశముందనీ సంప్రదింపులు సాగింప బడవచ్చునని కొంటున్నారు. వర్షియాలోని బ్రిటిష్ వారి ఆస్తిరక్షణను గురించి ఇంకా ఎట్టి నిర్ణయమూ గైకొనబడకపోయినప్పటికీ మోసాదిక్ లోని అమెరికా రాయబారి ఆరక్షణ బాధ్యతపూనగలడని భావించబడుతున్నది.

(యు- పి- ఐ-)

ఎ. కె. గోపాలన్

మాస్కో, అక్టోబరు 15

ఇండియా పార్లమెంటులోని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఎ. కె. గోపాలన్ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 19వ మహాసభలో మాట్లాడుతూ శాంతికాముకులను భారతీయుల విప్లవాభినందనల తెలిపాడు-

భారతీయులు తమ దేశాన్ని సామ్రాజ్యవాదుల యుద్ధ శిబిరంగా మార్చడానికి అంగీకరించదని సోవియట్ దేశాన్ని తమ మిత్రదేశంగా నిస్వార్థమైన దేశంగా భావించగలరని అన్నాడు. ఈ మహాసభలో బర్మా ప్రతినిధి గూడా ప్రసంగించాడు. ఇతనూ తమదేశాన్ని బర్మా కమ్యూనిస్టులు ఆంగ్లో అమెరికన్ యుద్ధ స్థావరంగా చేయనియ్యరని అన్నారు.

(యు- పి- ఐ-)

బిట్జ్, 'కరెంట్' పత్రికల సంపాదకుల అరెస్టు

బొంబాయి, అక్టో 16

ఇండియాలోని అమెరికా రాయబారి బౌల్స్‌తో సంబంధించిన విషయంలో పోరరీ చేయడానికి ఈ సాయింత్రం బొంబాయి, నగర పోలీసులు బ్లిట్జు పత్రిక సంపాదకుడు ఆర్. కే. కరంజియాను, కరెంట్ పత్రిక సంపాదకుడు డి. ఎఫ్. కరాకాను అరెస్టు చేశారు.

కరెంట్ పత్రిక [illegible] 1 వ తేదీన వెలువడిన సంచికలో చెస్టర్ బౌల్స్ కరంజియాను అతని కమ్యూనిస్టు స్నేహితులను ఇలియడానికి పన్నాగాని బౌల్స్ కరంజియాకు లేఖ వ్రాసినట్లు ప్రచురింపబడింది. బౌల్స్ తానట్టి లేఖ వ్రాయలేదంటూ ఆ లేఖ ఫోర్జరీ అన్నాడు.

ఫోర్జరీ నేరానికి కరంజియాను, ఫోర్జరీ అని తెలిసినా ప్రచురించినందానికి కరాకానుఅరెస్టుచేయడంజరిగింది.

బ్లిట్జు పత్రికలో పనిచేస్తూ ఉండి రాజీనామాయిచ్చిన పెరీరా అనుమతితో యీఫోర్జరీ వ్యవహారం స్వయంగా కరంజియా బయటపెట్టాడని పోలీసుల ముందు బయల్దేర్పాడని తెలుస్తున్నది. ఈ కేసు సంచలనంలో అత్యాశ్చర్యకర విషయాలు బయటకు రాగలవు.

(యు. పి. ఐ)

సీతాకోకచిలుక బూరు

మల్లెపువ్వు
వూదుకడ్డి
అన్ని చోటు దొరుకును
మొదటి అర్ కంపెనీ
No. 263, చింతపుల్లు స్ట్రీట్, బొంబాయి 2
ఏజెంటు:-
ఎన్. జగన్నాథం అండ్ కం.
ఆబిడ్ రోడ్:

రెండుప్రాంతీయ భాషలు

ఉపాధ్యాయులకు అవసరమని శ్రీ పులిజాల ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 15

ఆంధ్ర పారమత్ర పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీపులిజాల హనుమంతరావు ఈక్రింది ప్రకటన చేస్తున్నారు:

"మన రాష్ట్రంలో ఉపాధ్యాయులు అధికంగా రెండు ప్రాంతీయ భాషలను నేర్వవలసిఉన్నదని నాకు తెలియవచ్చింది. తెలుగుమాతృభాషగానున్న ఉపాధ్యాయులకు మరాఠీగాని కన్నడంగాని ప్రస్తుత నియమాలననుసరించి నేర్చుకోవలసిఉంది: ఈ నియమంవల్ల విద్యార్థులపైనే ఎందుకు విధింపబడిందో నాకు అర్థంకావడం లేదు. ఈనియమంవిద్యాశాఖ మినహా మిగిలిన శాఖలలో అవసరం కానప్పుడు విద్యాశాఖలోనుట్టుకు యీ అవసరము, ఏవిధమైన ఉపయోగము లేకపోయినా ఉపాధ్యాయులకు అసౌకర్యము క్రమక్రమం పెరుగుతున్నది. ఈవిషయాన్ని జాగ్రత్తగా ఆలోచించి ఈనిబంధనను తొలగించవలసిందని విద్యాశాఖను కోరుతున్నాను."

(ఎ-ఎజ-ఎస్)

క్షామ ప్రాంతపు పిల్లలకు విద్య

మద్రాసు ప్రభుత్వ యోచన

మద్రాసు, అక్టోబరు 14

క్షామ ప్రాంతాలలోని గంజికేంద్రాలకు బాలురకు వేసవిసెలవు వారికి విద్యా తదితర సౌకర్యాలను కలిగించవలసిన ఆలోచిస్తున్నది. క్షామపరిస్థితులవల్ల ఒక ప్రాంతంనుండి ఇంకొకచోటకు ప్రజలు చేరుకొనడంవల్ల పిల్లల విద్యాపోషణ ప్రమాదంగా జరగడం లేదు. ఈ సమస్య ప్రధానంగా రాయలసీమ ప్రాంతాల వర్యటించి వస్తుడు రాష్ట్ర ప్రభుత్వానికి యీ సూచనచేశాడు. (యు.పి.ఐ)

ఈ ప్రకారము తుంగభద్ర అయిదు జిల్లాలు [illegible] గిట్టిన పద్ధతులను పంపవలసిన్నదు. [illegible] వచ్చును.

అమ్మకం

మీకు ఇనపసామాను కావాలన్నా, ఎం.ఎస్. మరియు జి. ఐ. పైపులు, డీజెలు ఇంజనులు వగైరా కావాలన్నా, బెహరీమల్, జగ్గామల్, విరన్ మార్కెట్, కర్నాక్ బందర్, బొంబాయి 9 కి వ్రాయండి.

5 సంవత్సరాల పిచ్చి ఒక సంవత్సరం జాల్నా పిచ్చి ఆసుపత్రిలో వుంచినా నా భార్య పిచ్చి కుదరలేదు. కాని

దాజపైద్య హకీం పండిత మనోహర లాల్ మిశ్రా

మెదడు ఆసుపత్రి, షిబ్లీ గంజ్, బ్రాంచి చౌక్ ఛార్మినార్, హైద్రాబాదు దక్కన్‌లో చేర్పించిన 4 లోజులలోనే గుణం కనిపించి, 5 మాసాలు పరుసగా చేసిన చికిత్స వలన పిచ్చి పూర్తిగా నయమైనది.

ఔషధం ధర తెలుకి రూ. 75/-

ఇట్లు

పి. ఎస్. శర్మ

డివిజనల్ బ్రాంచి మేనేజరు ఆఫీసు, సికింద్రాబాదు

గనోక్వెం

అన్నిసగలకు గంటలలో గుణము

ఈ చక్కని పొడి, బాజమండ్రి

గోలకొండపత్రిక

సందన సం॥ఆశ్వయుజ బ॥ ౧౪ శుక్రవారం

ఇండో-పాక్ పాస్‌పోర్టు విధానం

ఇండియా పాకిస్థాన్ పరస్పరాక పోకలకు క్రొత్తగా చేసుకొన్న ఒప్పందాన్ని అనుసరించి పాస్‌పోర్టుపద్ధతి అమలులోనికి వచ్చినది. దీనితో తూర్పు పశ్చిమబెంగాల్ మధ్య గడచిన ఆయిదు సంవత్సరాల నుండి స్వేచ్ఛగా ప్రయాణంచేసే అవకాశాలు రద్దు అయినవి. ఉభయదేశాల ప్రజలకుగల సన్నిహిత సంబంధాల బట్టి ఈ విధానంవల్ల అసౌకర్యాలు ఏర్పడగలవని భారతప్రభుత్వం నిరసించినా, పాకిస్థాన్ పట్టుపట్టడం వల్ల కొనసుకు అంగీకరింపక తప్పినదికాదు. భారత ప్రభుత్వం తూర్పు పశ్చిమ బెంగాలుల మధ్యగల ఎనిమిదివేల మైళ్ళ సరిహద్దుపొడవునా పాస్‌పోర్టుపద్ధతికి అవసరమైన అన్నిహంగులు ఏర్పాట్లుపూర్తిచేసి ఈ నెల15వ తేదీనుండి అమలుకునిర్ణయించుకొన్నాక ఇంకొక నెల రోజులు వాయిదావేయమనిపాకిస్థాన్ కోరినా, దాన్ని భారతప్రభుత్వం అంగీకరింపకపోవడంతో పాకిస్థాన్ కూడా 18వ తేదీ నుండే ఈ విధానాన్ని అమలు పరచ బూనుకుంటున్నది.

భారతదేశ విభజన జరిగిన తొలి రోజుల్లోనే సింధు పంజాబు రాష్ట్రాలలోని హిందువులను ప్రత్యక్ష పరోక్ష విధానాలద్వారా వెళ్ళగొట్టిన పాకిస్థాన్ ప్రభుత్వం, తూర్పు బెంగాలులోగల అల్పసంఖ్యాకులను గూడా వెళ్ళగొట్టడానికి ఈపద్ధతినిఆలోచించి, అవసరమైన భయాందోళనలనువ్యాప్తిలో వ్యాపింపచేసినది. పాస్‌పోర్టు పద్ధతి అమలులో భారత దేశానికి వెళ్ళే అవకాశాలు పూర్తిగా సంకుచితమవగలవని ప్రచారంచేయడమేకాక అల్పసంఖ్యాకులు తమఆస్తిపాస్తులను, ఇళ్ళూ వాకిళ్ళను వదలిపెట్టిపోయే పరిస్థితులు కల్పించబడినవి. అన్నార్లు మొదలగు దుండగులను మతశక్తులను ఒకవైపు ప్రేరేపిస్తూనే మరొకవైపు మైనారిటీ వర్గాలు భయపడి భారతదేశానికి వెళ్ళిపోవలసిన అవసరంలేదని అన్ని రక్షణలను కల్పించగలమని పాకిస్థాన్ అధికారులు శుష్కహామీలను ఇస్తూ వచ్చారు. భీతాహపూరితులై వైళ్ళపైన, రోడ్డు మార్గాన, కాలి నడకన వెళ్ళివచ్చే కాందిశీకుల సరిహద్దులవద్ద సోదా పేరిట ఆపి, పెక్కు నిర్బంధాలను గురిచేసి అన్నివస్తువులను దోచుకొంటున్న సంఘటనలు పెక్కుకలవు.

పాస్‌పోర్టు విధానం అమలువరకు పశ్చిమ బెంగాలుకు ప్రతిదినం వేలాదిసంఖ్యలోవచ్చినకాందిశీకులకుపునరావాసాన్ని కల్పించవలసిన సమస్య తిరిగి ఏర్పడినది. వీరిని పరిసరరాష్ట్రాలలోగూడా సర్దవలసివస్తున్నది. ఈ నెల19వ తేదీనుండి ప్రారంభంకానున్న ఈశాన్యప్రాంత పర్యటనలో ప్రధాని నెహ్రూ కలకత్తాకు వెళ్ళి పరిస్థితుల స్వయంగా ఆకళింపు చేసుకొనవున్నారు. పాకిస్థాన్ ప్రధాని ఖ్వాజానాజిముద్దీన్ గూడా పాస్‌పోర్టు పద్ధతిని సరిగా అమలులోనికి తేవడానికి మైనారిటీ వర్గాల నాయకులతో సలహాసమితిని ఏర్పరచగలనని, ఈ వర్గాలలో ఏర్పడిన భయసందేహాల పారద్రోలడానికి కృషిచేయగలనని అంటున్నాడు. పాకిస్థాన్ పత్రికలు గూడా విష ప్రచారాన్ని మాని అల్పసంఖ్యాకులలో ధైర్యాన్ని, విశ్వాసాన్ని కలిగించడానికి కృషిచేయునటుల చేయవలెను; ఉభయప్రభుత్వాల అల్పసంఖ్యాక మంత్రులు తూర్పుపాకిస్థాన్‌లోపర్యటించి పరిస్థితుల విచారించిన ప్రశాంతత ఏర్పడుటకు తోడ్పడినవారు కాగలరు. భారతప్రభుత్వం ఢాకాలోని తన హైకమీషనరు ద్వారా పాస్‌పోర్టు పద్ధతి అమలువల్ల అల్పసంఖ్యాకులలో వ్యాపించిన అపోహలను దూరపరచి వాస్తవ విషయాల వారికి బోధపరచునటుల చేయవలెను.

కురుమ విద్యార్థి వసతి గృహము

నిజాంరాష్ట్ర ఆంధ్రోద్యమ ప్రారంభదశలో వివిధ కులస్థుల కమిటీలు వారివారి యభివృద్ధికై ఏర్పాటు చేయబడినవి. వీరు యితరుల విషయమై ఏమాత్రము అసూయ వహింపక తమ యభివృద్ధికై పాటుబడుచు యితరులకు చేదోడు వాదోడుగా నుండిరి. రెడ్డి జనసంఘము, ముదిరాజ సంఘము, మున్నూరుకాపు సంఘము, కురుమకుల సంఘము మొదలగునవి దీనికి ఉదాహరణములు. కురుమ కులజుల జనాభా ఈ రాష్ట్రంలో సుమారు 14లక్షలు ఈ కుల విద్యార్థుల కొరకు వసతిగృహ నిర్మాణానికై దర్గా పాండురంగ దుర్గయ్యగారు ఉస్మానియా వైద్యశాల కెదురుగా సుమారు 1500 చదరపు గజాల స్థలమును సంపాదించినారు. క్రొత్త భవనమును నిర్మించుటకు ఒక లక్ష రూపాయలైనా బ్రోగు చేయవలసి ఉన్నది. దీనికై ఆర్థికంగా కురుమ కులస్థులారా తోడ్పడగలరని, కురుమకుల విద్యార్థులు గూడా ఈ వసతి గృహముతో లాభమును పొందగలరని ఆశించుచున్నాము.

పాస్‌పోర్టు సిస్టమ్ అమలు

కాందిశీకులరాక తగ్గుదల

కలకత్తా, అక్టో 15

నిన్నరాత్రినుండి పాస్‌పోర్టుసిస్టం అమలులోనికివచ్చిన తరువాతతూర్పు పాకిస్థాన్‌నుండి కాందిశీకప్రవాహం మందగించినది. బావిపాల్ ఎక్స్‌ప్రెస్ వేడు బారీగా వచ్చినది. దీని నుండి నాలుగు అయిదు కుటుంబాలు మాత్రమే దిగినవి. పశ్చిమబెంగాల్ కాందిశీకుల మంత్రిణి శ్రీమతి రేణుకారాయ్ నేడు పత్రికాగారి ప్రతినిధులతో మాట్లాడుతూ బజాంట్సేడనులో పన్నెండు వేల మంది కాందిశీకులు కడి వున్నారని వీరిలో మూడువేలమంది కాందిశీకశిబిరాలకు చేర్చబడినారని బజాపూర్ స్టేషనులోగల కాందిశీకులు యితర స్థలాలకు మార్చబడినారని తెలిసినది. సరిహద్దులలోగల తనిఖీనాకాల అధికారులు పశ్చిమ బెంగాలుకు కాందిశీకులు ఎలా వస్తుంపించబడినారో తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించవలసిందిగా కోరబడినారు.

దిగుమతులపై నిషేధం

భారత ప్రభుత్వ నూతన దిగుమతి విధానం

న్యూఢిల్లీ, అక్టోబరు 16

సైకిళ్ళు, విడిభాగాలు, రేడియో సెట్లు, పింగాణీ పాత్రలు, రేడియో రిసీవర్ల దిగుమతిని క్రొత్త దిగుమతి విధానం ప్రకారం 1952 జూలైనుండి డిసెంబర్ వరకు పూర్తిగా నిరోధిస్తూ భారతప్రభుత్వం నిన్నటికటిచినది.

జూలై-డిసెంబర్ కాలానికిప్రభుత్వ దిగుమతివిధానం గత జూన్ నెలలో జరిగినప్పుడు రిజర్వుచేయబడిన అంశాలలో యివి కూడా ఉన్నాయి-

డీజిల్ ఇంజన్లు, పవర్ ట్రాన్సఫార్మర్లు, కోల్-టార్ డైస్, పెట్రోల్, కెమికల్స్, షీట్ మరియు ప్లేట్ గ్లాసు, ముడిసిల్కు, ప్రొపెల్లర్లు, మోటారుసైకిళ్ళు, సంగీత వాయిద్యాలు, రసాయనాల పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని పాత్రమైనంత తొందరలో [illegible] ప్రకటిస్తున్నది. (యు.పి.ఐ)

కొరియా సంప్రదింపులు

ముగించబడలేదని ఎచిసన్ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబరు 15

పాక్ ముంజామ్ వద్ద జరుగుతూన్న కొరియా యుద్ధవిరమణ సంప్రదింపులు తాత్కాలికంగా నిలిపివేయబడ్డవి. అంతేగాని ఆపివేయలోచనలుముగియలేదు. అని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ ఎచిసన్ యీనెల 8 వ తేదీన పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు. కొరియాలోని సమితి సైనిక కార్యాలయం సభలో చనలను తాత్కాలికంగా ఆపివేసినప్పటికీ, యుద్ధఖైదీల పరుస్పర పరిష్కారానికి కమ్యూనిస్టులు ఏదయినా ఉపయోగకరమయిన కొత్తప్రతిపాదన చేసినా లేక సమితిచేసిన అనేకప్రతిపాదనలలో ఏ ఒక్కదానికయినా వారు అంగీకరించినా ఆపివేయలోచనలు తిరిగి కొనసాగింపబడగలవని లెఫ్టినెంట్ జనరల్ విలియం హారిసన్ చేసిన ప్రకటనను ఎచిసన్ ఆవిలేఖరుల సమావేశంలో పురస్కరించారు.

(యు. పి. ఐ.)

చైనా బియ్యపు నౌక

5324 టన్నుల బియ్యంతో బొంబాయికి రాక

బొంబాయి, అక్టోబర్ 16

చైనానుండి "హారా" అనే తొలి నౌకదర ఆహారనౌక 5,324 టన్నుల బియ్యంతో నిన్న వాంపోలు నుండి బొంబాయి రేవుకు చేరింది. ఈ బియ్యములో కొంత భాగం బొంబాయి రాష్ట్రానికి కేటాయింపబడినవి. చైనా బియ్యంలో ఎక్కువ పరిమాణాలు ఢిల్లీ ప్రాంతాలకు కూడ పంపిణీ చేయబడినవి.

ఆస్ట్రేలియా నుండి మరొక నౌక [illegible] రేవులో సోమవార నాడు బొంబాయి చేరగలదని తెలుస్తున్నది.

(యు. పి. ఐ.)

ఇంకా రాదలుస్తున్న హిందూశరణార్థులు

హిందూ మహాసభ నాయకుల విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబర్ 15

ఎన్. సి. ఛటర్జీ ఎమ్. పి., అస్తోష్‌లాహిరీ మొదలగుహిందూమహాసభ నాయకులు పశ్చిమ పాకిస్థానీ హిందువులకు ఒక విజ్ఞప్తిలో, ఇంకావేలకొలది హిందువులు భారతదేశానికి వెళ్ళిరాదలుస్తూ పాస్‌పోర్టు సిస్టమ్ అమలు పరచబడుటవల్ల ఆగిపోయినారని పాస్‌పోర్టులు లేనిది తాము సరిహద్దున అరెస్టు చేయబడగలరనే భయంతో వారు ఉండిపోవలసి వచ్చినదని తెలిపినారు.

నిన్నటిదినం ఒరిసాలో ఎక్స్‌ప్రెస్‌లో భారతదేశానికి వచ్చినజనంలోనుండి వేలమంది పాస్‌పోర్టువిధానం అమలు పరచబడుటవల్ల నేడు ఈ ప్రయాణికుల సంఖ్య 300 తగ్గిపోయినది. ఈ నాయకులు, ఢాకాలోని భారతహైకమీషనరుకు పాకిస్థాన్‌లోని అల్పసంఖ్యాకులలో ఏర్పడిన అపోహలు భయసంభ్రమాలను తొలగించడాన్ని పాస్‌పోర్టు విధానపు వాస్తవ విషయాలను తెలుపవలసినదిగా ఆదేశించమని ప్రధాని నెహ్రూను కోరారు.

దిగుమతులపై నిషేధం

భారత ప్రభుత్వ నూతన దిగుమతి నిధానం

న్యూఢిల్లీ, అక్టోబరు 16

సైకిళ్ళు, విడిభాగాలు, రేడియో సెట్లు, పింగాణీ పాత్రలు, రేడియో రిసీవర్ల దిగుమతిని క్రొత్త దిగుమతి విధానం ప్రకారం 1952 జూలైనుండి డిసెంబర్ వరకు పూర్తిగా నిరోధిస్తూ భారతప్రభుత్వం నిన్నటికటించింది.

జూలై-డిసెంబర్ కాలానికిప్రభుత్వ దిగుమతివిధానం గత జూన్ నెలలో జరిగినప్పుడు రిజర్వుచేయబడిన అంశాలలో యివి కూడా ఉన్నాయి-

డీజిల్ ఇంజన్లు, పవర్ ట్రాన్సఫార్మర్లు, కోల్-టార్ డైస్, పెట్రోల్, కెమికల్స్, షీట్ మరియు ప్లేట్ గ్లాసు, ముడిసిల్కు, ప్రొపెల్లర్లు, మోటారుసైకిళ్ళు, సంగీత వాయిద్యాలు, రసాయనాల పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని పాత్రమైనంత తొందరలో [illegible] ప్రకటిస్తున్నది. (యు.పి.ఐ)

కమ్యూనిస్టులకు విజయం తప్పదు

కమ్యూనిస్టు మహాసభలో స్టాలిన్ ఉపన్యాసం

మాస్కో, అక్టోబరు 15

నిన్న యిక్కడ ముగిసిన సోవియట్ కమ్యూనిస్టుపార్టి 19వ మహాసభలో ప్రసంగిస్తూ మార్షల్ స్టాలిన్ యిప్పటికీ కాపిటలిజం అధికారంలో ఉన్న దేశాల్లో కమ్యూనిస్టుపార్టీ విజయం పొందకతప్పదన్న విశ్వాసాన్ని ప్రకటించాడు. స్టాలిన్ మాట్లాడుతుంటే తుణకజానికి సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

జార్ పరిపాలన కాలంలో రష్యన్ కమ్యూనిస్టులు పడినన్ని కష్టాలు యిప్పుడు వివిధ దేశాల్లోగల కమ్యూనిస్టువిడవలసిరావడంలేదంటూ స్టాలిన్ దానికి సోవియట్ కమ్యూనిస్టులపౌరుషాన్లు, విజయాలనుండి యితర దేశాల కమ్యూనిస్టులు పాఠాలు నేర్చుకోడమూ. బోర్డాయిజ్ తత్వం క్రమేపీ బలహీనపడుతూ ఉండడమూ కారణాలుగా తెలిపారు.

స్టాలిన్ విదేశాలనుండి వచ్చిన సౌభ్రాతృ సభ్యులనుద్దేశించి ముఖ్యంగా మాట్లాడాడు

ఈ సమావేశంలో అధికారపు పనుపన స్టాలిన్, మాలెంకోవ్, మాలెంకోవ్ వరూషిలోవ్, బుల్గనిన్, బేరియా, కగనోవిచ్, మికోయన్, అండ్రీవ్, మిరోయన్, కోసిగిన్, స్వెర్నిలు పాల్గొన్నారు. మార్షల్ వోరోషిలోవ్ అంత్యోపన్యాసం మిద్దాడు- సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీకి 129మంది సభ్యులు ఎన్నుకోబడ్డారు- (యు- పి ఐ)

సాంఘిక పునరుద్ధరణ కమిటీ సమావేశం

హైదరాబాద్, అక్టో 16

నూతనంగా ఏర్పడిన 15మంది కల కేంద్ర సాంఘిక పునరుద్ధరణ సంఘ ప్రభుత్వ సమావేశం నిన్న శ్రీయాంత్రకు శ్రీమతి కుట్టి నెల్లూడి అధ్యక్షతలో పామంజిల్‌లో జరిగింది.

కృషి భవిష్యత్తుగురించి యీ కమిటీ చర్చించింది. తాని ముఖ్యమంత్రి ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉండటంవల్ల ఈ సమావేశానికి హాజరు కాలేకపోయిన అధ్యక్షురాలు అంతిమ నిర్ణయం జరగలేదు.

ఈ కమిటీ మరల అక్టోబరు 25 వ తేదీన కలుసుకొంటుంది.

ఎ.ఎజ.ఎస్.

ఆంధ్రోద్యమ నిర్వహణ

అన్ని ఆంధ్రమహాసభలు ఒకటికావలెనని వావిలాలగోపాలకృష్ణయ్యగారి సూచన

ఆంధ్రోద్యమం నూతన దశనందుకుంది. 1956 ఇండియా రాజ్యాంగంలో రాజకీయంగా భారతదేశంలోని రాష్ట్రాలన్నీ స్టేట్సుఅయినవి. అందుకు ముందు రాష్ట్రాలకు, స్టేటులకుఉన్న రాజకీయ పేర్లతేడా లేకుండా రాజకీయ హోదాలన్నీ సమానమే అయిపోయినవి. ఇదివరకటికన్న విస్తృతి వోటింగు వచ్చింది. పరోక్షపద్ధతికి రాజకీయనిర్ణయానికి అవకాశం కలిగింది. ప్రజలు తమ అభీష్టాలను తరుతమ ప్రతినిధులనెన్నుకొనున్నారు. స్వరాజ్యం సంరాజ్యం కావలెనంటే పరిపాలనప్రజలభాషలో నేజరగాలె

ఆంధ్రులు తమకు రాష్ట్రంకావలెనని 50 సంవత్సరాలనుండి కోరుతున్నారు. ఉద్యమపరంపరాయం నేడువిశాలాంధ్రాన్నే కోరుతుంది. ప్రజానీకం స్వాతంత్ర్యభాషా రాష్ట్రం ఏర్పడు లభించుటకుదాయని ఎదురుచూస్తున్నారు కొద్దిరుచుకి సంబంధించిన రాజకీయయుద్ధంగా భాషారాష్ట్రోద్యమాన్ని బలపరచిన పెద్దలు, ప్రజాప్రతినిధులు కదలికనుచూచి ఈనాడు అసలు భాషారాష్ట్రాలే వలదనే ధోరణికి ఆంధ్ర రాష్ట్రమువలదనే ధోరణికి తయారవుతున్నారు. వీరిఅడ్డుప్రభుత్వం మనవలంచి కుంపులుపెట్టుటకు కుతంత్రాలు పన్నుతున్నది. అవేక పాకులుచూపుతున్నది పలురకరెచ్చగొట్టుకున్నది. ప్రజాప్రభుత్వం ముందుకెంత పనపులెత్తుతున్నదో అంతకు రెండు రెట్లుగా ఈ జాయకత్వాలు ప్రజాభిప్రాయాన్ని అరికట్టుటకుకుట్రలు చేస్తున్నారు ప్రభుత్వ వర్గాలతోడు దొంగలుగా వ్యవహరిస్తున్నారు-

ఇదేసమయంలో మరొక వంక తప్రజాప్రతినిధులు ఆకట్టలు దాటి ప్రవహిస్తవేమోననీ, ఈ ఆత్యుత్సాహాన్ని ప్రక్కదారులలో విఫలతకు దారితీసి నిరుత్సాహాన్ని కలిగించుటకు వ్యక్తిగత ప్రయత్నంగా పరిమితమై ఎదురుదారిపట్టి పాగిస్తుపోతే ఆంధ్రాంధ్ర విరోధ కాంక్షగా ప్రస్తుతమైన బాధ్యతాంధ్రగా ప్రస్తుతం కాకుండా పోతుంది లెమ్మని ఆశతో కొందరు వ్యక్తిప్రయత్నంగా కేంద్రీకరించ ప్రయత్నిస్తున్నారు. అసలుచిక్కులకు సూటిగా జవాబు చెప్పకుండా ఆ యోచనాపద్ధతిలో పడేస్తున్నారు. ఇంకా మరికొందరు ప్రజలనుతమ్ము పనకేమి తెల్లనే ధోరణిలో తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇట్టి ఆపరామర్శకొని ఆంధ్రుల అభిప్రాయ అన్నివైపులా ఆకట్టబడుతుంది. మద్రాసుహాయిదరాబాదు, మైసూరు ఒరిస్సా మధ్యరాష్ట్రాలలోకల ఆంధ్రులు గా జీవనంలో ఆంధ్రుల జీవితం నిరూపణ చేయబడి విశాలాంధ్రం విచ్ఛిన్నాంధ్రం అవడమేకాక శాశ్వతంగా విపాటాంధ్రంచేసే కుట్రలు తీవ్రంగా జరుగుతున్నవి.

ఈపరిస్థితులలో ఈ కుట్రలను భగ్నంచేసి ఆంధ్రులు గౌరవంగా మనగలుగుటకు ఆంధ్రులంతా కలియడు అవసరం. కదలడం, కదపడం అవసరం. 50 సంవత్సరముల క్రితం పార్వర్యమైన ఆంధ్రోద్యమానికి నిర్మాణరూపం కలిపించి ఆంధ్రోద్యమాన్ని ఉన్నత పథాలకుందజేసి ఆంధ్రులకు సూతినవి శాపాలు గౌరవ ప్రతిష్టలు కలిగించిన చెన్న రాజధానిలో ఆంధ్రమహాసభ నామమాత్రంగా వుంటిపోయింది. 1951 జనవరిలో జరిగిన ఆంధ్రమహాసభ తరువాత చలనమేలేదు. ఒక్కస్థాయి సంఘమైనా సమావేశం కాలేదు. ఆనాటిసభలో మహాసభ కార్యక్రమాన్ని నిర్మాణాన్ని మద్రాసురాష్ట్రపు గిరి గీతలనుండి బయటబడి ఆంధ్రదేశానికొనుగొనవలసిన ప్రాంతంగా ఆంధ్రులున్న భాగాలన్నింటిని విశాలాంధ్రానికి వర్తింపవలెనని తీర్మానించింది- దీనితోపాటు తరదృష్టవశాత్తు అనందభ్రంగా ఎన్నికలలో పాల్గొనవలెనని కూడా నిర్ణయించడంతో అనలుముంచుకే పాగలేకపోయింది.

ఇన్నిటికిపరిస్థితులు మారినవి, భౌతికంగాతూ సంస్థలలోనూ, రాజకీయాలలోనూ, ముఖ్యంగా ఆంధ్రోద్యమంలోనూ, పరిస్థితులు చాలామారినవి. ఆనాటికి నిషేధం లోవున్నతెలంగాణాలో ఆంధ్రమహాసభ నేడు నిషేధమునుండి బయటపడింది. మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్రమహాసభ ఎన్నికలలో పాల్గొంటూనని తీర్మానించినా అదృష్టవశాత్తుకలలో పాల్గొనకపోవడంవల్ల పార్టీరంగపు లలో పడకుండా క్రొత్తగా సంపాదించిన వస్త్రం లేకుండా ఆనాడు శుద్ధంగా వైనా యుండడమే జరిగింది- ఎన్నికలకు సంబంధించిన ఆతీర్మానం రద్దు అయిపోయి అయిపోయింది.

ఆంధ్ర దేశాన్ని, ప్రపంచాన్ని అల్లకల్లోలంచేసిన రాయలసీమ కరువు విషమరూపం దాల్చింది. యే పార్టీకి చెందినా, ఎవరంతి సేవదేశోద్ధారకులు తన్ను భగ్నజలల అటుంచితే రాయలసీమలోనూ, పర్యాసులలోనూ, తేడా రాష్ట్రేతర ఆంధ్రులలోనూ కొనిండు మొత్తానఆంధ్రులు తప్పితే మరెవరూ తూర్పుఎత్తుకొన్న పాలనాపరోలేరు. దీనఫలితంగా రాయలసీమ పాలనాస్వ పజానీకంలో యిదివరకన్నా ఆంధ్రులంతా ఒకటిగా పుంటేనే తప్పితే రాయలసీమాభివృద్ధికి మార్గాంతరంలేదని దృఢ విశ్వాసం విస్తరిల్లింది.

కృష్ణాపెన్నారప్రాజెక్టుపేర రాయలసీమకు నేడుదేయడం తప్పితే వారికి సేవదేయాలయనానే దృక్పథంలేదని బుజువైంది.

విశాలాంధ్రసాధనకు అవసర, అవకాశం, ప్రజామనోవాంఛ, రాజకీయ వ్యక్తిలేకత, అధికారంలోఉన్నవారికి గుండెదడుపు నేడున్నంగా మరెన్నడూ చరిత్రలో కన్పించడంలేదు ఈపరిస్థితులో, ఈపరిస్థితుల కనుగుణంగా ఆంధ్రుల నిర్వహణ చేయగల వస్తుగా ఆంధ్రమహాసభ శక్తివంతుగా కదలవలసివుంది. 24-5-52 న విశాలాంధ్రలోనాగినట్లు ఇంతవరకు ఆంధ్రప్రజల జాతీయవాంఛను, ప్రతిబింబించే పేరుగావున్నప్పటికీ అది నిజమయిన రాష్ట్రమయిన ప్రజాసంస్థగా పెంపొందలేదు. అందుచేత ఆంధ్రమహాసభను సర్వ పక్షాల సంయుక్త వేదికగానూ, ప్రజాప్రతినిధులకు ప్రతిబింబంగానూ మనం నిర్మించవలసివుంది.

ఆంధ్రజాతిని సేలొక్కాలిపిన సమరాలను రాష్ట్రములోని ఆంధ్ర మహాసభ, తెలంగాణా ప్రజా సమితిన్ జ్వలవరచిన తెలంగాణా ఆంధ్రమహాసభ తనాడు ముక్కోటి ఆంధ్రుల మహాసభగా రూపొందడం, ఏకసంస్థగా వ్యవహరించడం, నిర్మాణబలాన్ని పుంజుకోవడం, ప్రజాప్రయోజనంగా పరిణతిచెందడం జీవస్మరణ సమస్యగా వున్న విశాలాంధ్ర రాష్ట్రసాధనలో నూడుళోట్లుకుంది కలసి యేకసంస్థ ద్వారా ఏకాశయసిద్ధికి ముందుకు సాగడంఅవసరం, అత్యవసరం.

ఆంధ్ర విశ్వ విద్యాలయం వుందిగాని రాయలసీమ విద్యార్థులకు దూరముగా నేవుంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంలేకుండా తమ చేతిక్రిందికి తీసుకొని హిందీ విశ్వవిద్యాలయము చేయ బోతున్నారు ఉస్మానియా యూనివర్శిటీని. మద్రాసువిశ్వవిద్యాలయంలో కొంత, ఆంధ్రలో కొంత, హయిదరాబాదులో కొంత అనవ అందకుండా, పోకన పొందకుండా ఆంధ్రభాషకు సంస్కృతికితీరనికొరత ఏర్పడుతుంది.

కృష్ణా, గోదావరి, పెన్నానదులు న్నాయిదాని వీటి సమిష్టివ్యవహారానికి గోదావరిలోను. రామనాథం, సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల గండికోట ప్రాజెక్టులు పత్రికలకెక్కి కలకిందటన్నాయేగాని అసలుపనే ఆశకూడా లేనిపరిస్థితులు నేటికలగా పులకపు ప్రభుత్వాలు యేర్పడుతున్నవి.

పరిశ్రమలు, ఖనిజసంపద, ఉద్యోగాలు, భూ,విధానాలు కార్మికులు-విద్యార్థుల సమస్యలు అట్లేవుండిపోతున్నవి. అంతేకాదు; శాశ్వతంగా పరస్పరంద్రోహంచేయడానికి కుట్రలు పొగుపుతున్నాయి. వీటితో పాటుగా 50 లక్షలుగావున్న రాష్ట్రేతరాంధ్రులు తమ భాషా సంస్కృతుల రక్షణకు ముక్తకంఠంతో ఎన్నడు ఆంధ్రుల కేక వినవచ్చునాయని ఎదురుచూస్తున్నారు. యీ ముక్తనాదం ఇప్పుడలి గినది ఏకముయిన ఆంధ్ర మహాసభ.

ఈ చారిత్రక అవసరాన్ని గమనించి తెలంగాణా ఆంధ్రమహాసభ మద్రాసుగాంధ్రంలో ఆంధ్రమహాసభలు ఏకంకావాలి. దానికి సయకులు అవిషయమై నిశ్చలంగా ఆలోచించాలి. చెన్నరాజధాని ఆంధ్రమహాసభ ఈనాటి సంప్రతి వ్యక్తిగత పరిస్థితులు నుండి ప్రజాస్వామ్యమైనదిగా, విశాలతరంగావారి. నూతనజీవంకలిగించేట్లు నూతనదక్పథంప్రదర్శించేలాగుండాలి.

ఇ। తెలంగాణా ఆంధ్రమహాసభ 21లో ప్రారంభమై 30 ప్రాంతములో విస్తృతమై, 40 ప్రజాసంస్థగా తుదిదిల్లి, రైతాంగ పనుల్యలకు ప్రత్యేకమిచ్చి తెలంగాణాను అనుసరించిన పీల్చిపిప్పిచేస్తున్న భూస్వామ్య విధానాన్ని తుదముట్టించే ప్రయత్నంగా అడ్డంగా రైతులకు సంఘంగా పరిణతి చెందింది. ప్రభుత్వదానాని నిషేధించడంలో తెలంగాణా కిరాతకంగా యేర్పడినదే యా పాగినది. ఆంధ్ర మహాసభపై యీ మధ్య హయిద్రాబాదు ప్రభుత్వం నిషేధం తొలగించింది. నిషేధం తొలగిన తరువాతకూడా రైతుసంఘ కార్యకలాపాలు ఇంకాకిసాగుసభ పేరిటే జరగటం చూస్తే ఆంధ్రమహాసభను విభిన్నమార్గాలకుచెందిన జాతీయసంస్థగా తెలంగాణాలో పరిణతి చెందుటకు ఉద్దేశించినట్లు బోధపడుతుంది. అందుచే ఆవిధంగానే విశాలాంధ్రప్రాంతానికి విస్తరించి ప్రజాపాలనా చర్యలలో విపులమైన ఆంధ్రప్రజలజాతీయ సంస్థగా పరిణతిచెందడ [illegible] పథములోనూ తన [illegible] నిర్మించగలుగుతుంది.

ఆంధ్ర మహాసభలకు స్వీయవిధానం లేనిస్థితిలో తెలంగాణా ఆంధ్రమహాసభ 1941 సెప్టెంబరులో భారతదేశపు సైతు సంఘాల జాటయైన సుత్తి కొడవలి మాత్రిన ఎజ్జాదానతమ జండగా స్వీకరించింది. క్రమదాన రాష్ట్ర ఆంధ్ర మహాసభ 1946 బళ్ళారిసభలో శ్రీశుల్లంపల్లి మామిడిపూడి కొండ వెంకటప్పయ్యగార్లతో నియమించిన ఉపసంఘం ఊరిద్వయాంతో మాట్వన్నెవాగా నౌకతో పద్మంతో ఏర్పరిచిన ఆంధ్ర పతాకను 1947 ఫిబ్రవరిలో అంగీకరించింది. అందుచే రెండు మహాసభలు ఇమ్మడి తంతో రెండు జండాలు కాకుండా ఒకేజండా ఏర్పడవలసి యుంటుంది. ఈ ఆంధ్రపతాకమ స్వీకరించి అవసరమనితోస్తే ఆంధ్రులచరిత్ర సంస్కృతి ఆకర్షణల ప్రతిబింబంగా వుండగలుగునట్లు పతాకంలో మార్పు చేయవచ్చు. అంతటితో ఆంధ్రాశయప్రతిబింబంగా ఆంధ్రపతాకను నిలుపు చేయవచ్చు.

వీటితో పాటుగా రాష్ట్రేతరాంధ్ర సంఘాలను, అటులేబదరు బరిసా మైసూరు మధ్యప్రదేశాలలోని ఆంధ్ర [illegible] 12 జిల్లాలు తెలంగాణాలో 8 జిల్లాల సంఘాలతో విశాల పరంపరను ఆంధ్ర మహాసభకు నిర్మాణం ఏర్పడు త

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రజలను రంజింపచేసే చక్కని చిత్రం.

ఏ. వి. యం. వారి

బహార్ (హిందీ)

తారాగణం: వైజయంతిమాల, కరన్‌దివాన్, ఓంప్రకాశ్, ప్రాన్, పద్మినీ, బేబీతబస్సుం మొ॥

డైరెక్షన్ ఎం. వి. రమన్ ★ మ్యూజిక్ యస్. డి. బర్మన్.

చిత్రటాకీస్

ఫోన్ నం. 7242 — సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-0, 6-15 మరియు 9-30

రాజశ్రీ రిలీజు

నేటిరాత్రి 6 వ వారం నేటిరాత్రి

ప్రజామోదముపొంది చిత్రీకరణడానికి ప్రజల పోషణే సాక్ష్యం.

కాయార్ట్స్ వారి

"పూవం"

అశోక్‌కుమార్, కామినీ కౌశల్

లిబర్టీ

బషీర్‌బాగ్ ... హయిద్రాబాదు

ఆటలు సమయాలు మామూలే.

8 వ సమష్టి వారం

ఈస్టు ఇండియా ఫిలిం కంపెనీ వారి

'సంక్రాంతి' తెలుగు

శాంతాకుమారి, సావిత్రి, శ్రీరంజనీ జూనియర్,

సాగర్ • రాజేశ్వర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

నేటిరాత్రి 2 వ వారం నేటిరాత్రి

అశ్వినీ వారి

'మాయలమారి' (తెలుగు)

తారాగణం:- అంజలీదేవి, నాగేశ్వరరావు, వగైరా.

రాహత్ మహల్

ముషీరాబాదు — హయిద్రాబాదు.

ఆటలు సమయములు మామూలే.

నేటిరాత్రి 6 వ వారం నేటిరాత్రి

న్యూప్రిమియర్ ఫిలిమ్స్ వారి

'నాబహార్'

తారాగణం:- అశోక్‌కుమార్, నళినీజయంత్, కులదీప్‌కౌర్

రాయల్ మరియు కృష్ణా

హైద్రాబాదు.

గ్రామవార్తలు

గద్వాలలో రచయితల సంఘ స్థాపన

సహప్రాపధాన ప్రదర్శనం

(స్వ. వి.)

గద్వాల, అక్టోబర్ 16

గద్వాలలో 13-10-52 తేది సాయంత్రం 5 గంటలకు కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శ్రీ వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతలో యీ క్రింది సభ్యులతో గద్వాల రచయితల సంఘం స్థాపించబడినది. యీ సమితి ప్రధానంగా యువ రచయితల రచనల ప్రోత్సహించి ప్రచురించుట. ఆంధ్రభాషా పరిపుష్టి కలంకారములగు లలిత కళలను, కళోపాసకులను పోషించి సన్మానించుటకు కృషి చేయుట ప్రధాన యుద్దేశ్యములతో స్థాపించబడినది.

అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావుగారు, ఉపాధ్యక్షులు శ్రీ జయతీర్థాచార్యులుగారు, కార్యదర్శి: శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తిగారు, సహాయ కార్యదర్శి: శ్రీ కె. శ్రీనివాసరావుగారు, కోశాధికారి శ్రీ కె. ప్రభాకరవర్మగారు. మరి అయిదుగురు సభ్యులతో పైసమితి స్థాపించబడినది.

ఈ గద్వాల రచయితల సంఘం పక్షమున గద్వాలలో యీనెల 12. 13 తేదులందు కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ అవధాన పంచానన బిరుదాంకితులు శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి సహప్రాపధాని గారిచే పంచ సహప్రాపధానముజరపి ప్రదంగా జరిగినది.

12-10-52 తేది సమావేశమునకు స్థానికడిప్యూటి కలెక్టరుగారు, 13-10-52తేదిసమావేశమునకుగద్వాల రచయితల సంఘంఅధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర రావుగారు అధ్యక్షులైనారు.

13-10-52 తేదిన శ్రీశాస్త్రిగారికి సంఘంపక్షాన కార్యదర్శిగారు రూ॥ 116-0-0 సమర్పించారు.

కార్యదర్శిగారు శాస్త్రి గారి సన్మానమునకుగాను ఉత్సాహంతో విరాళాలిచ్చిన దాతల నభినందిస్తూ కృతజ్ఞతాభివందన సమర్పణతో సమావేశం జయప్రదంగా ముగిసినది.

గద్వాల మున్సిపాలిటీ ఉపాధ్యక్షుని ఎన్నిక

(స్వ. వి.)

గద్వాల, అక్టో 15

గద్వాల మున్సిపల్‌కమిటీ ప్రథమ సమావేశము 10-10-52 తేదీ సాయంత్రము 5 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో పార్థసారథి పౌరప్రముఖ మయిన మున్సిపల్ చైర్మెన్ శ్రీ టి. రాఘవగారు అధ్యక్షతన జరిగింది.

గద్వాల మున్సిపల్ కాంగ్రెస్ సభ్యులందరూ సమావేశమునకు హాజరైనారు. ప్రభుత్వంచే నియమింపబడిన అధికారి సభ్యుల్లో ఒక్కరియిన తహసీల్దారు సమావేశమునకు వచ్చినారు. స్వతంత్రంగా మున్సిపాలిటీకి ఎన్నికైన అభ్యర్థి సమావేశమున పాల్గొనలేదు.

అజెండాలో 20 అంశములు తీర్మానించుటకు ప్రవేశపెట్టబడినవి. అందులో ఒకటి రెండుతప్ప మిగతా అన్ని అంశములూ వెనుకటి కమిటీచేసిన వానికి నూతనకమిటీ స్వీకారం పెట్టడమే! అవన్నీ మంజూరు చేయబడినవి.

వైస్ చైర్మెన్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి-బి-నాయుడుగారు నిలబడినారు. ఎవరూ పోటీ చేయనందున ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

సమావేశం రాత్రి 9 గంటలకు జయప్రదంగా ముగిసినది

కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ పర్యటన

దేవరకొండ అక్టో 16

12 10 52 తేదీన నల్లగొండ జిల్లా పర్యటనగావించుచు కో-ఆ- రిజిస్ట్రారు గారు ఈరోజుఉదయం దేవరకొండకు వచ్చిరి. ఇచ్చట చాలా మెంబర్లు కో.ఆ. డెపాజిట్ బ్యాంకు సెక్రటరీ, కో. ఆ. సేవతిసహకారసంఘం సెక్రటరీతో కలసి సహకార సంఘాల విషయము మాట్లాడిరి. తదనంతరం సివిల్ సప్లయి గోదాము, కో- ఆపరేటివు స్టోర్, కో-ఆపరేటివుబిరకా స్టోర్ కో-ఆపరేటివ్ రేపనింగుపాపులుచూచి పాల్వాయి గ్రైన్ బ్యాంకును చూచి సంతోషపడిరి- అందరితో సహకార సంఘాలద్వారా వ్రజలను స్వావలంబులు పెట్టి అభివృద్ధిచేయవలెనని కోరిరి. తదుపరి 12 గంటలకు మిర్యాలగూడెము వెళ్ళిరి.

మానుకోట లోగ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఆగుట

మానుకోట, అక్టోబరు 15

పూర్వముండి, మానుకోటలో, గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఆగుచుండెను. కాని 1947 ఫిబ్రవరినుండి యిచ్చట ఆపే ఏర్పాటు రద్దుకావించబడినది. యిందువలన ప్రయాణీకులకు చాలాయిబ్బందిగా యుండెను. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యిరుకుళ్ళ రాజయ్యగారి కృషివలన, 1949 లో గ్రాండు ట్రంక్ ఎక్స్‌ప్రెసును ఆపుటకు వొప్పుకొన్నారు. కాని (6) నెలలు గడవగానే తిరిగిఆపే ఏర్పాటు రద్దుగావించారు. తిరిగి అధ్యక్షులవారు దీక్షయోగ్యకలుగజేసుకొని తీవ్రమైన కృషిచేయగా 1951 లో ఆగు ఏర్పాటుచేసినారు. కాని యీపాటి కూడా పూర్వముపలె (6) మాసములు కొనగానే, ఆపుటరద్దుపరిచారు. మళ్ళీ యువజన కాంగ్రెస్ కృషిఫలితముగా 1 అక్టోబరు 1952 నుండి, ఎక్స్‌ప్రెస్‌ను ఆపుచున్నారు. కావున ప్రజలు ప్రయాణి సందర్భమున దీని నుండిసౌకర్యము పొందవలసినదిగా కోరబడుచున్నది-

రైతు సంఘానికి బలవంతపు సభ్యత్వం

మానుకోట, అక్టో 15

అమ్మాయపాలెం గ్రామరైతులను పలువురిని రైతుసంఘ కార్యకర్తలు భయపెట్టి రైతు సంఘములో సభ్యులుగా చేర్చుకొనినారని తెలుస్తున్నది. నిర్బంధంగా చేర్చుకొనబడిన ఈగ్రామస్థులంతా ఆ సంఘానికి రాజీనామా నిచ్చినారు.

దీపావళికి బియ్యం సప్లయి

హయిద్రాబాద్, అక్టోబరు 16

దీపావళి వారంలో దిగుమతిచేసుకొన్న కిచిడీబియ్యానికి తోడుస్థానిక కిచిడీ మరియు దొడ్డు బియ్యంరేషన్ పాపులవారికి సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుచున్నవి- కొన్నదులున్న వారు తమ బియ్యాపుకోటాను దిగుమతిచేసుకొన్న వానినుండిగాని లేక స్థానిక సరకునుండిగాని గ్రహించవచ్చును. (ఎ-ఎస-ఎస-)

కార్మికులకు జీతాల నిరసనం

మంత్రి దేవీసింగ్‌గారి హామీ

వరంగల్, అక్టోబర్ 16

"కార్మికులకు జీతాలను నిర్ణయించడంలో లేబర్ కాంగ్రెసు హానల్ యూనియన్ చేసినసూచనలను ప్రభుత్వం జ్ఞాపకముంచుకొంటుందని సహకార మంత్రి శ్రీ దేవీసింగ్ చౌహాన్ శ్రీ ఎం-ఎస్. రాజలింగం, ఎం.ఎల్.ఏ, వి; శ్రీ వైకుంఠం గారలు గత వారములో జాలైన్ మరియు హనుమాన్ మిల్లు సమ్మెగురించి విషయాన్ని తన దృష్టి నిచేదించ ... తెలియజేశారు.

వరంగల్ మార్కెట్ కమిటీ ప్రభుత్వానికి ప్రత్యేకంగా సిఫారసులు చేసిందని తెలుస్తున్నది.

ఈవార్త సూచనలనుబట్టి కొయ్యి కుంది దినభత్యపు కార్మికులకు లాభం కలుగుతుంది (యు.పి.ఐ.)

మీరాకు నెహ్రూజి పిలుపు

కాంగ్రెసు మహాసభ ఏర్పాట్ల వివరణ

హయిద్రాబాద్, అక్టో. 15

భారత జాతీయ కాంగ్రెసు 58వ మహాసభ ఆహ్వానసంఘ ప్రధాన కార్యదర్శి బాకర్ అలీ మిర్జా కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ పట్టణంకు వచ్చిన వార్త సమీపరించి నేడు విమానంలో న్యూఢిల్లీకి బయలు దేరాడు.

బాకర్ అలీమీర్జా హయదరాబాద్‌లో కాంగ్రెసుమహాసభ జరపడానికి ఏర్పాట్లు ఎంతవరకు జరిగినవో తెలియజేస్తాడని తెలుస్తున్నది.

(ఎ. ఎస్. ఎస్.)

టెలిఫోన్ డైరెక్టరీలు

హయిద్రాబాద్, అక్టో 15

1952 జూన్ 30 వరకు సవరించబడ్డ టెలిఫోన్ డైరెక్టరీలు పంపిణీకి సిద్ధంగావున్నది. ఆదివారాలు, పబ్లిక్ సెలవు, శనివారం నాడు మధ్యాహ్నం 2గంటల తరువాత తప్ప ఇతర రోజులలో ఈ దినపు సదుపాయాలు ఎక్స్ఛేంజీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అక్టోబరు 1952 నుంచి పొందగలరు.

1. గాలీగూడా సైర్ బ్రిగేడ్ స్టేషన్ వెనుక, చమన్, అప్జల్‌గంజ్, టెలిఫోన్ నెం. 4100 నుంచి 4999 వరకు, 5100 నుంచి 5599 వరకు.

2. సికింద్రాబాదు బర్కత్ కాంపౌండు, ఆక్సఫర్డు స్ట్రీటు, సికింద్రాబాద్, టెలిఫోన్ నం. 7100 నుంచి 7599.

3. అడిక్ మెట్ ఉప్పల్, మౌలాలీ రోడ్డు క్రాసింగ్, టెలిఫోన్ నం. 5000 నుంచి 5049 వరకు.

4. గోలకొండ సెంట్రల్ మిలిటరీ ఆసుపత్రివద్ద మహమ్మదీ బారెక్స్, టెలిఫోన్ నెం. 4900 నుంచి 5950 వరకు.

చందాదారులు, డైరెక్టరీలను, తమతమ జోనల్ ఎక్స్ఛేంజీలలో, ఈ క్రింది ఫారం ప్రకారం వ్రాసి జతచేసి విజ్ఞప్తి.

1 చందాదారుపేరు, విలాసంతో సహా.

2. టెలిఫోన్ సర్వీసు నెంబరు లేక ప్రిఫిక్స్ పెన్షన్ నుంచి పెట్టబడిన సర్వీసుల నెంబర్లు.

3. ప్రతిఒక ఎక్సటెన్షనుతో సర్వీసులకు కావలసిన డైరెక్టరీల సంఖ్య.

4 చందాదారు సంతకం.

ప్రతిచందాదారుకు ఒక సర్వీసుకు దాని ఎక్సటెన్షనులకు టెలిఫోన్ ఒక డైరెక్టరీ ఉచితంగా ఇవ్వబడుతుంది- ఉపయోగంలోవున్న గత ప్రచురణను వాపసు చేసే మరతుమీదనే కొత్త డైరెక్టరీ ఇవ్వబడుతుంది

మంత్రి చెన్నారెడ్డిగారు

సరఫరా మంత్రి డా॥ ముర్రి చెన్నారెడ్డిగారు అక్టోబర్ 21వ తేదీ నుండి 27 వ తేదీవరకు నాందేడు, పర్భనీ జిల్లాలలో పర్యటిస్తారు.

దయానంద సరస్వతి

మహర్షి దయానంద సరస్వతిదినోత్సవం అక్టోబర్ 18 వ తేదీ సాయంత్రము 6 గంటలకు సుల్తాన్‌బజార్‌లోని ఆర్యసమాజమందిరంలో జరుగనుంది. వాణిజ్య పారిశ్రామిక శాఖా మంత్రి పండిత్ నరసయ్య కరావుగారు, పాంఫీకు సేనామంత్రి శ్రీ శంకరదేవ్, ఆయుర్వేదిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఈసందర్భంలో ఉపన్యసిస్తారు. (ఎ-ఎస-ఎస్)

రైలు ప్రమాదం

35 మందికి గాయాలు

హయిద్రాబాదు, అక్టోబరు 16

ఆదిలాబాద్ బుడ్‌ఖేడ్ మీటర్ గేజి సెక్షన్ (సికిందరాబాద్‌డివిజన్) లో పరాస్కుండ్, హిమాయత్‌నగర్ స్టేషన్లమధ్య గత మంగళవారంనాడు జరిగిన రైలు ప్రమాదంలో 25 మంది ప్రయాణీకులకు తీవ్రంగా గాయాలు తగిలినవి.

ఆదిలాబాద్- పూర్ణా మిక్స్‌డ్ ట్రెయిన్ 133 డౌన్‌లోని 5 గూడ్స్ వేగన్లు, 4 పాసింజర్ డబ్బాలు రైలు పట్టాలనుతప్పినవి. అందులో గూడ్స్ వేగన్లు, ఒక మూడవ తరగతి పెట్టె తలక్రిందులైనవి.

గాయపడినవారికి వెంటనే ప్రథమ చికిత్స జరిగింది. అందు ముగ్గురు పూర్ణా రైల్వే ఆసుపత్రివారికి, ఒకడు హిమాయత్‌నగర్ ఆసుపత్రికి చికిత్స కొరకు చేర్చుకొనబడినారు.

ఈ ప్రమాదానికి కారణం తెలియదు. ఈ సెక్షన్‌లో రాక పోకలు తాత్కాలికంగా ఆగిపోయినవి.

యథాప్రకారం రైళ్ళ రాకపోకలు

హయిద్రాబాదు, అక్టోబర్ 16

సికింద్రాబాదు సబ్‌డివిజన్ సెక్షన్ మీటర్ గేజిమీద హిమాయత్‌నగర్ పరాస్కుండ్‌మధ్య రాకపోకలు నిన్న 14 గంటలకుతిరిగి ప్రవేశపెట్టబడినవి.

పూర్ణాముండి ఆదిలాబాద్ పెళ్ళి 134 అప్ మిక్స్ ట్రెయిన్ నిన్న 15-15 గంటలకు పరాస్కుండ్‌కుబయలు దేరింది.

ఈ రాకపోకలు చెడిపోవడానికి కారణం 133 డౌన్ ఆదిలాబాదు పూనా మిక్స్‌డ్ ట్రెయిన్ గూడ్సు మరియు పాసింజర్ దబ్బాలు మంగళవారంనాడు కమ్ములపైనుండి తప్పుట.

(యు.పి.ఐ)

పత్రికా రచయితల సంఘ సభ్యత్వం

హయిద్రాబాదు, అక్టోబరు 16

అఖిల హైద్రాబాదు జర్నలిస్టుల సంఘ ప్రధానకార్యదర్శి ఆబిద్ అలీఖాన్ అఖిల హయిద్రాబాదు జర్నలిస్టులసంఘసభ్యత్వానికి చందాచెల్లించడానికి ఆఖరుతేదీ అక్టోబరు 20 అని తెలియజేస్తున్నాడు. అందువలన యింతవరకు చందా చెల్లించని సభ్యులుగాని సభ్యులుకావాలనికోరేవారు కాని తమ వార్షికచందాను అక్టోబర్ 20 వ తేదీకి ముందుగా కార్యదర్శికి పంపించవలసి ఉంటుంది.

(ఎ.ఎస.ఎస.)

గోవధ వ్యతిరేక ప్రదర్శనం

హయిద్రాబాద్, అక్టోబరు 16

ఆర్య ప్రతినిధి సభ అధ్యక్షుడు పండిట్ నరేంద్రజీ, ఎం.ఎల్.ఏ. ఒక ప్రకటనచేస్తూ గోసేవాసమితి ఆధ్వర్యంలో ఒక పెద్ద గోవధ వ్యతిరేక దీపకాంతి అక్టోబర్ 26 వ తేదీన జరుగుతుందని తెలియజేస్తున్నాడు. ఈ ఉరేగింపులో పాల్గొనవలసిందిగా ఆర్య వీరదళాలు, ఆర్యసమాజిస్టులు ముఖ్యముగా హిందువులను ఆతడు అభ్యర్థిస్తున్నాడు.

(ఎ.ఎస.ఎస)

ఖాదీ పరిశ్రమ దుస్థితి

కాంగ్రెసు కమిటీలకు ఏ. ఐ. సి. సి. సర్క్యులర్

కొత్తఢిల్లీ, అక్టోబర్ 15

ఏ.ఐ.సి.సి. జనరల్ ఎస్. ఎన్. అగర్వాల్ ఖాదీభండారాలకు ఖాదీ హుండీలు మొదలగునవి అమ్మడంలో తగిన తోడ్పాటు నివ్వవలసిందిగా కాంగ్రెసు కమిటీలకు ఒక సర్క్యులర్ ద్వారా కోరారు. శ్రీఅగర్వాల్ ఈసర్క్యులర్‌లో ఖాదీభండారాలు చేసేత పరిశ్రమ ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల పేర్కొన్నారు. అఖిల భారత పడికేవారి సంఘం వారు ఇచ్చిన వివరాల పేర్కొంటూ, 75 లక్షల రూపాయల ఖాదీ, 25 లక్షల రూపాయల చేతితో పడకేవ నూలు ఎవరూ కొనకపోవడంవల్ల మిగిలిపోన్న ధని గడచిన కొన్ని నెలల నుండి ఈ వస్తువు మిగిలిపోండటమే కాక ఖాదీ ఉత్పత్తి కూడా భాగా తగ్గినట్లు శ్రీ అగర్వాల్ సూచించారు- ఒక లక్ష 50 వేలమంది నూలు పడికేవారు నిరుద్యోగంలో పడిపోయినారని కూడా తెలుపబడినది

కాశ్మీర్ పరిస్థితి

జనరల్ కరియప్ప వివరణ

జబల్‌పూర్, అక్టోబరు 14

భారత సర్వసైన్యాధ్యక్షులు జనరల్ కరియప్ప పత్రికలు తురోజాల్లో జరీయనైన ఆయుధాలని అవిశ్రాంతి నిర్మాణంలో సక్రమ వాతావరణం నెలకొనాలని వార్తలను నిష్పాక్షికంగా ప్రకటించాలని కోరారు.

పరిపక్వ భారతంలో నేటిఉదయం పత్రికా ప్రతినిధులతో వీరు ప్రసంగిస్తూ కాశ్మీర్ పరిస్థితిని వివరించారు. షేక్‌బుల్లా తదితర నాయకులతో మాట్లాడామని అక్కడిపరిస్థితులు సత్యంగానే బాగున్నాయని అన్నారు. జబల్‌పూర్ కంటోన్మెంటు ప్రాంతాన్ని సివిలియన్లకు ఇవ్వాలన్న సూచనపై అట్టిది జరుగబోదని అన్నారు)

(యు.పి.ఐ.

ప్రధానినెహ్రూ అస్సాం పర్యటన

కలకత్తా, అక్టోబరు 16

ప్రధానినెహ్రూ అక్టోబరు 18 వ తేదీన కలకత్తానువచ్చి మరునాడు ఉదయం అస్సాంకు బయలుదేరుతారు.

కలకత్తాలో తనకున్న సమయంలో ప్రధాని కాబినెట్ (మంత్రులను) కలుసుకొని తూర్పు పాకిస్తాన్‌నుండి తండోపతండాలుగా కాందిశీకులు రావడంవలన ఏర్పడిన పరిస్థితినిగురించి చర్చిస్తారు.

అక్టోబరు 18 వ తేదీ దీపావళి రోజున బహిరంగసభ జేనులోను ఉపన్యసించలేకపోయానని ప్రధాని నెహ్రూ తన అశక్తతనువెల్లడించారు. (యు. పి. ఐ.)

ధాన్యపు దిగుమతులు

కొత్తఢిల్లీ, అక్టోబర్ 15

ఈ సంవత్సరారంభం నుండి గత వారం వరకు భారతదేశం చేసుకొన్న ఆహార ధాన్యాల దిగుమతులు 3.7 మిలియన్ టన్నులు. ఈ సంవత్సరాంతంలోగా ఇంకొక మూడులక్షల టన్నుల ధాన్యం దిగుమతి చేసుకోబడగలదు. ...—

ప్రధానికి ముఖర్జీ అభ్యర్థన

కలకత్తా, అక్టోబర్ 16

డా॥ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, ఎం-పి- ప్రధాని పండిట్ నెహ్రూకు ఒక అభ్యర్థనచేస్తూ తాను నగరాన్ని పర్యటించేటప్పటికి కలకత్తాలో ఉండవలసిందని కోరాడు- తదనుగుణంగా డా॥ ముఖర్జీ తన ఢిల్లీప్రయాణాన్ని వాయిదావేశాడు- (యు-పి-ఐ.)

ఉస్మాన్‌గంజ్ ధరలు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

హైదరాబాద్ 16 10 1952

120 శేర్లు పల్లాఒక్కంటికి

వసువు	37-0-0 56-0-0
పెసర్లు	55 0-0 58-0-0
కందులుపెద్దవి	54-0-0 60-0-0
ఎర్రకందులుచిన్నవి	54-0-0 54-8-0
మినుములు	61-0-0 62-0-0
లంకలు	57-0-0 57-8-0
ఉలవలు	51-0-0 52-0-0
చెల్లం	45 0-0 50-0-0
యిప్పపల్కు	57-0-0 58-0-0
మిరుపపరుగు	65-0-0 100-0-0
చింతపండు	58-0-0 67-0-0
ఎల్లిగడ్డ కొత్తది	10-0-0 12-8 0
కుసుమలు	50 0-0 53-0 0
నువ్వులు	83-0-0 95-0-0
ఇలాతిపలుకుచిన్నది	83-0-0 87-0-0
ఇలాతికాయ చిన్నది	38-0-0 40-0-0
ఇలాతికాయపెద్దది	57-0-0 58-0-0
ఆముదాలు	71-8-0 73-0-0
,, పంచి 13	48 8-0
పెద్దకందిపప్పు	76-0-0 77-0-0
చిన్నకందిపప్పు	71-0-0 72-0-0
పెసరపప్పు	81-0-0 82 0-0
మినుపపప్పు	86-0-0 87-0-0
శనగలు	72-0-0 78-0-0
యెర్రనువ్వులు	89-0-0 90-0-0
16 శేర్ల మణుము	
ధనియాలు	10-0-0 10-8-0
ఆవాలు	11-0-0 11 8-0
మెంతులు	7-0-0 7-8 0
సోమ	8-0-0 8 8-0
12 శేర్ల మణుము	
నూనె	17-8-0
ఆముదము	17-0-0
40 శేర మణుము	
సోంపు	
పెయ్యి	150-0-0. 190-0-0
బంగారం తులా॥ రు॥	101-0-0
సేల్‌టాక్సు	2-0-0
వెండి తులా॥ 100॥ రు॥	180-0-0
సేల్‌టాక్సు	2-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయించినాము- గిట్టిన పద్దులు వచనవచ్చును. తెప్పించుకోవచ్చును.

...—

బొంబాయి సిటీ కాంగ్రెస్ కమిటీ

అహమదాబాద్, అక్టో 15

అహమదాబాద్ సిటీ కాంగ్రెస్ లోని రెండు విభిన్నపక్షాలు తమవిభేదాల సమన్వయపరచుకొని మొరార్జీ దేశాయి సలహాప్రకారం నడచుకొనడానికి అంగీకరించినవి.

ఈ కమిటీ సభ్యులు బొంబాయి ముఖ్య మంత్రి దేశాయిని కలసుకొని ఒక గంటసేపు మాట్లాడినారు.

దీపావళి కానుక

మొహియొద్దీన్ మహల్లాలో హనుమంతుని దేవాలయం వద్ద ఒక "బాడ" వేలం వేయబడును. 19 అక్టోబరు ఆదివారం, ఉ॥ 10 గంటలకు మునిసిపల్ నెం. 66, 67-B- కలది కిరాయ నెల 1 కి రూ. 51/- వస్తున్నది, మూడుమార్లు వేలం వేయబడును.

షంసి అండ్ కో ఆక్షనర్స్, శంకర్‌బాగ్.

నేడు మ. 3-30 కు బ్రహ్మాండమైన

విడుదల

మిమల్ని ఆకొట్టకల అనంత ప్రేమగాథ.

మానవుని జిజ్ఞాసను, ఆత్మను మేలుకొలిపే నిరాడంబర, జుగుప్సాకర చిత్రం.

సన్నీ ఆర్ట్స్ వారి

'బాబుల్'

తారాగణం:- నర్గిస్, దిలీప్‌కుమార్, మునవ్వర్‌సుల్తానా.

డైరెక్టర్: సన్నీ. మ్యూజిక్: నౌషాద్.

మినర్వా టాకీస్

ఫోన్ నెం. 7419, సికింద్రాబాదు.

రేపు 3 ఆటలు: మ 3-30, 6-30, 9-30.

ట్రక్కులకు మరియు బస్సులకు

సూపర్ ఇండియా

ఒకవేళ మీకు చిన్నతనములోయొక్క చెడుగడతనమ్ల మరియు చెడు సహవాసముల్ల తమ చేతులతో సమస్యలు యొక్క భయము ఆవగ ఇంద్రియము నష్టపరచుకొని చాల డాక్టర్లు వైద్యులచే చికిత్స చేయించి ఆశతప్పిన మరియు సమయముపై అనగా (సంభోగము వేళ స్కిన్లపడవనిన, నిరాశ చెంద నక్కరము లేదు. మీకు ఇవ్వాళనే గతించినశక్తి తిరిగి తేగలసమర్థుడు.

(డాక్టరు చోహాన్ గారు)

పనుస్త అంటువ్యాధుల చికిత్స చేయగలడు వారితో సలహా పొందిన ఒక వారములో తమ లింగస్థానము దిక్కిస్తేని మరగతము. ఇంద్రియ నష్టము స్వప్నమునందు ఇంద్రియ నష్టము, కారుకుడు మొదలగు అంటువ్యాధులు బవాసీరుయొక్క రుగ్మలకు చికిత్సచేయ గలందులకు స్త్రీలయొక్క పురుషుడుగ్నత్వ ఆనగా ముట్టువ్యాధి, కడుపునొప్పి పిల్లలు లేనివారికి ఆనగా గొడ్డుబోతుయొక్క చికిత్స గ్యారంటీ మరియు జిమ్మెదారిగా చేయబడును. స్త్రీలకు కర్దాయొక్క ఇంతేజాం ఉన్నది. డాక్టరుగారిది (25) సంవత్సరముల అనుభవము. మీ యొక్క గతించిన వయస్సు యౌవ్వనము తిరిగి తేగలందులకు జిమ్మెదారి వహింపగలరు.

కలిసే సమయము. ఉదయం (8) నుండి (1) వరకు సాయంత్రము (4) నుండి 9 వరకు.

ఇట్లు
మేనేజర్
కులదీప్ మెడికల్ హాల్
నాంపల్లి చమన్ సంయోగియాకి యాంగా ఎదురు,హైద్రాబాదు.

టెండర్ నోటీసు

జాయింటు వర్చేజిబోర్డు
వెస్టర్న్, సెంట్రల్ అండ్
సదర్న్ రైల్వేలు

జాయింట్ పర్చేజిబోర్డు, వైర్మక (కంట్రోల్ ఆఫ్ గ్రెయిన్ షాప్స్ సెంట్రల్ రైల్వే, బొంబాయి వి.టి.) బొంబాయి, హైద్రాబాదు స్టేటులోని రైల్వే గ్రెయిన్ షాపులకు అవసరమగు వస్త్రాలు; పంటనూనెలు తిప్పు కప్లయిలకోసం సీల్డు టెండర్లను ఆహ్వానిస్తున్నారు- వెస్టర్న్ సెంట్రల్ సదర్న్ రైల్వేలకు ఎంతెంత అవసరమో ఎక్కడెక్కడ డెలివరీ చేయవలెనో ఆయా రైల్వేల నుండి పేరుగా తెలుసుకోవలెను- కంట్రోలర్ ఆఫ్ గ్రెయిన్ షాప్స్ సెంట్రల్ రైల్వే బొంబాయి వి-టి- కార్యాలయంనుండి రూ. 1/-/- చెల్లించి సెంట్రల్ రైల్వే వెస్టర్నురైల్వే సదర్నురైల్వేలకు వేర్వేరుగా టెండరు ఖరీతాలను తెప్పించుకోవచ్చును- సెంట్రల్ రైల్వే అవసరాలకు టెండరుఫారాలు అసిస్టెంటు గ్రెయిన్ షాప్స్ కంట్రోలరు సికింద్రాబాదునుండీ వెస్టర్నురైల్వే కోసం కంట్రోలరు ఆఫ్ గ్రెయిన్ షాప్స్ బైకల్లాక్ బిల్డింగ్ బెలాసిస్ రోడ్ బొంబాయి- గి, బరోడా, అహ్మదాబాదులలోని డిస్ట్రిక్టు ఇన్స్పెక్టర్ ఆఫ్ గ్రెయిన్ షాప్స్ నుంచీ పొందవచ్చును- టెండర్లు 29-10-52 నాడు ఉ॥ 5 గంటలకు పూర్వం, కంట్రోలరు ఆఫ్ గ్రెయిన్ షాప్స్, సెంట్రల్ రైల్వే, బొంబాయి వి-టి- కి, అందవలెను- సదర్నురైల్వేకోసం టెండరు డిపాజిట్లు నీళ్ళ వేషియరు సెంట్రల్ రైల్వే బొంబాయి వి-టి- కి 29-10-52 న మ॥ 2-30 వరకు అందేటట్టు పంపవలెను-

అఖిల హైద్రాబాద్ ఉపాధ్యాయ మహాసభ

హయిదరాబాదు, అక్టోబరు 16

హయిదరాబాదునగర ఉపాధ్యాయ మండలి ఆధ్వర్యమున జనవరి 53 లో, 58 వ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశమువకుచేసు తేదీలలో, అఖిల హయిద్రాబాద్ ఉపాధ్యాయ మహాసభ జరుపబడును ఈ సందర్భంలో మొదటినిర్వాహక సమావేశము చాదరఘాట్ హయిస్కూలులో 5 వ తేదీ సాయంత్రము శ్రీ యస్. సి. [illegible] గారి అధ్యక్షతను జరిగినది. కార్యదర్శి, బి- యల్. రామారావుగారు నివేదికను చదివి, మహాసభ నిర్వహించు స్థూలమైన సూచనలిచ్చిరి. సభ 2 రోజులు రాత్రింబగళ్ళు జరుగును. గౌరవనీయులైన అబుల్ కలామ్ ఆజాద్ గారు మహాసభ అధ్యక్షతకు ఆహ్వానింపబడెను. 11 కమిటీలకన్వీనర్లు ఎన్నుకొనబడిరి. ఒక్కొక్క కమిటీలో 5 నుండి 6 గురు సభ్యులుండును. ప్రచురణలు, ప్రచారమునకు శ్రీ పి. వి. రామకృష్ణారావు, వాలంటీర్ల దళమునకు శ్రీ అనంత రాజారావు, శ్రీ జలీల్ హుసేన్, వినోద ప్రదర్శనములకు శ్రీ అశోక్ అలి, తోరణ, పెండాలు నిర్మాణమునకు శ్రీ జైనఅలీ, విద్యాప్రదర్శనమునకు శ్రీ రఫీయుద్దీన్, విద్యాక్షేత్రముల పరిశీలనకు శ్రీ సోమసుందరం, దర్యాప్తు కమిటీకి శ్రీ డి. కృష్ణమాచారి, ఆర్థిక సర్వేక్షణకు శ్రీ కేశవ ప్రసాద్, ఆహ్వానములకు శ్రీ జి- సీతారాం, సమూహ పాఠముల ప్రదర్శనమునకు శ్రీ మహమ్మద్ కుఫీ, నుయియ కార్యక్రమముల ఏర్పాటుకు శ్రీ రామరెడ్డి గారలు ఎన్నుకొనబడిరి. ద్వితీయ సమావేశం 23 వ తారీఖున చాదరఘాట్ హయిస్కూలులో సాయంత్రం 6-30 గంటలకు జరుగును- వివరములు శ్రీ రామారావు, 458- సి- 5, అక్బరుజా బజారుదండు లేక శ్రీ వి- శేషయ్య, చాదరఘాట్ హయిస్కూలుందు తెలిసికొనవచ్చును-

మిస్ సామ్యూయల్ సన్ ఉపన్యాసము

అమెరికా సంయుక్తరాష్ట్ర సమాచార గ్రంథాలయ ఉద్యోగి మిస్ సామ్యూయల్సన్ 15 తేదీ సాయంత్రం ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో 'గ్రంథాలయములు-సమాజము' అను శీర్షికపై ఉపన్యసించెను. పుస్తకములు కొనుటకు ఆర్థిక స్తోమత లేని వారికి గ్రంథాలయములు పరిచయపడుటని మాత్రమే పుస్తకములు కనుబంధంగా ఉపయోగింపవచ్చును. చదువబడు పరిఅయిన పుస్తకములు ఎన్నుకొనుటలో, పరిఅయిన విధానములో చదువకలుగుటలో ముఖ్యమైన లైబ్రేరియన్ ప్రతి గ్రంథాలయములు అవసరము, స్వపరిజ్ఞాన బాధ్యతను వహించుటకు, పౌరసత్వ దృష్టిని పెంపొందించుటకు గ్రంథాలయములు అమూల్య సాధనములు. వివిధ దేశములమధ్య సుహృద్భావం కలిగించుటకు యెంతో తోడ్పడును. న్యూయార్కు నగరములో హిందూ దేశపుసమాచార గ్రంథాలయం ఏర్పాటు చేయబడినది. హయిదరాబాదు లైబ్రరీలో ఫిల్ముశాఖకూడా విద్యాప్రచారముకొరకై పనిచేయుచున్నది. శ్రీ జి.యస్. ప్రభాకరరావు గారి అభినందనములతో సభ ముగిసెను.

చర్చ

13 వ తారీఖున ప్రభుత్వబోధనా పాఠశాలలో సార్వజనిక సంఘపు యాజమాన్యమున చర్చా సమావేశము జరిగెను. విద్యార్థులతోకూడ సుమారు 20 మంది చర్చలో పాల్గొనిరి. విషయము 'భారత దేశమందు ప్రజాస్వామ్యమునకు ఉజ్వల భవిష్యత్తు' కలదు. శ్రీ యస్. అహమదుద్దీన్, సీనియర్ లెక్చరరు అధ్యక్షత వహించారు. ఆఖరున తీర్మానము అత్యధికపట్ల మెజారిటీతో అమోదింపబడెను.

ఇండో-పాక్ పాస్‌పోర్టు పద్ధతి అమలు

మైనారిటీ వర్గాలకు పాక్ ప్రధాని హామీ

ఢాకా, అక్టోబరు 15

నేటి మధ్యాహ్నం ఢాకానుండి కరాచికి పాకిస్థాన్ ముఖ్యమంత్రి నాజిముద్దీన్ వెళ్ళిపోతూ పాస్‌పోర్టు పద్ధతి విజయవంతంగా అమలుజరుగడానికి అల్పసంఖ్యాక నాయకులతో ఒక సలహా సంఘాన్ని ఏర్పరచగలనని అన్నాడు. పత్రికా ప్రతినిధుల సమావేశంలో పాస్‌పోర్టువిధానాన్ని గూర్చి మాట్లాడాడు. గత సాయంత్రం తూర్పుబెంగాల్ శాసన సభ హిందూసభ్యులతో పాక్ ప్రధాని మాట్లాడి, అల్పసంఖ్యాక వర్గాలలో నుబలిన విశ్వాసాన్ని భయాందోళన ప్రవ తొలగించడానికి తోడ్పడవలసినదిగా కోరాడు. పాస్‌పోర్టు సిస్టం విజయవంతమవడానికి వీరి సహాయాన్ని అభ్యర్థించాడు.

ఖాజా నిజాముద్దీన్ పాకిస్థాన్ పత్రికలు ఈ సిస్టమ్ విజయవంతమవడానికే గాక అల్పసంఖ్యాకులలో ప్రబలిన భయాందోళన పారద్రోలడానికి తోడ్పడవలెనని అభ్యర్థించారు.

పాస్‌పోర్టు విధానం అమలుతో ప్రప్రథమం కొన్ని అసౌకర్యాలు ప్రయాణీకులకు కలుగగలవని వాటిని ఓర్చుకొనవలసిందిగా కోరుతూ, ఇండియా పాకిస్థాన్ల స్నేహ సంబంధాలు సామ్యభావంతో క్రమంగా అన్ని అసౌకర్యాలుఇబ్బందులు దూరంగాగలవని ఆశించారాయన. పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడుగా ఖాజా నిజాముద్దీన్ అల్పసంఖ్యాక వర్గాలకు హామీఇచ్చారు. వారి ప్రాణములకు ఆస్థికి రక్షణలు కల్పించబడగలవని విజ్ఞప్తి చేశారు. యు. పి. ఐ.

హయిదరాబాద్ సబార్డినేట్ ఇంజనీర్ల అభ్యర్థనలు

హయిదరాబాదు, అక్టో 30

హయిద్రాబాద్ సబార్డినేట్ ఇంజనీర్ల సంఘం సబార్డినేట్ [illegible] జీతాలను తిరిగి నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరడానికి నిర్ణయించింది. "పే కమీషన్" సిఫారసుల ప్రకారం తమకూ దవలు చేయబడుచున్నవి. జీవనవ్యయాన్ని అనుసరించి కరువుభత్యాలను హెచ్చించాలని వీరి అభ్యర్థన. సబ్- ఇంజనీర్లగ్రేడు రద్దుచేయాలని, అనుభవజ్ఞులైన సబార్డినేట్స్‌ను ఎండ్లగా పనిచేసిన సూపర్ వైజర్లను అసిస్టెంట్ ఇంజనీర్లగాను ప్రమోట్ చేయాలని కోరబడుచున్నది. ప్రభుత్వం జీతాలను కల్దారులో చెల్లించాలని, సబార్డినేట్లందరికి ప్రయాణ ఖర్చులిచ్చి, ప్రాజక్టులేక జంగల్ ఆలవెన్స్ యివ్వాలని అభ్యర్థించ బడుచున్నది.

రిటైర్డు చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. ఎస్. శితారామారావు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడినాడు. శ్రీ యు తులు కె.డి. సంఘానికర్, భగవాన్ సింగ్ గారలు ఉపాధ్యక్షులు. పి. టి. సోమసుందరంకోశాధికారిగా ఎన్నుకైనారు. (ఎ-విఆ-ఎస్.)

మానవ సేవాసమితి

మానవ సేవాసమితి 4 వ వార్షికోత్సవము 19 వ తారీఖున గచ్చిబౌలి, చంచలగూడ కార్యాలయపు ఆవరణలో జరుగును. సాయంత్రము 2 గంటలకు శ్రీ భవానిసింగుగారిచే భజన, 4 గంటలకు బాలబాలికలకు ఆటలు, విద్యాపోటీలు, శ్రీయోగానంద, శ్రీ కె. ప్రేమ్ సూర్యప్రకాశ్ గారిచే ఉపన్యాసములు, పారితోషిక ప్రదానము, 5-30 గంటలకు 'నేతాజి సుభాస్'పై శ్రీ గోవిందా చార్యుల బుర్రకథ, హైద్రాబాదు సమాచార శాఖవారిచే ఆనంతరము ఫిల్ముప్రదర్శనము జరుగును.

బేసిక్ విద్యా మహాసభలో

ప్రధాని నెహ్రూచే
ప్రారంభోత్సవము

హయిదరాబాద్, అక్టో 16

ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ వార్ధా (సేవాగ్రాం) లో అక్టోబర్ 30, 31, నవంబర్ 1 వ తేదీలలో జరుగనున్న బేసిక్ విద్య మూడు రోజుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఈసమావేశానికి హయిద్రాబాద్ రాష్ట్రంనుండి విద్యాశాఖ మంత్రి శ్రీ పూల్చంద్ గాంధీ, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్తా, పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ డైరక్టర్ శ్రీ టి. సూర్యనారాయణరావు, హయిదరాబాద్ రాష్ట్రీ బేసిక్ విద్యాసంస్థ సభ్యులు హాజరవుతారు. హిందూస్తానీ తాలీమి సంఘ పత్రిక కార్యదర్శి డా॥ అరియ నాయకం ఈ కమిటీకి అధ్యక్షులు.

విద్యామంత్రి శ్రీ పూల్చంద్ గాంధీ సూచనలపై హయిదరాబాద్ రాష్ట్రం బేసిక్ విద్యాభివృద్ధిపైమంచి శ్రద్ధనుచూపుచున్నది. తెలంగాణా బిక్కనూర్‌లో ఒకటి, మరాట్వాడా హెమిసాబాద్‌లో ఒకటి మొత్తం రెండు బేసిక్ శిక్షణ కేంద్రాలు హయిదరాబాద్ రాష్ట్రంలో ఉన్నాయి. ఈ రెండు కేంద్రాలలో ఒక్కొక్కదానిలో 160 మంది ఉపాధ్యాయులు శిక్షణను పొందుతున్నారు. 1953 జూన్ నెలలో రాయిచూరు దగ్గరనున్న యారగేరస్‌లో మరొక కేంద్రం తెరవబడుతుంది. ఈ కేంద్రంలో మొదటి పర్యాయమే 80 మంది ఉపాధ్యాయులు శిక్షణను పొందుతారు. (యు. పి. ఐ.)

కాందిశీకులకు వసతి

రోజుకు 10 వేల మందికి
కల్పించ బడవలసి వస్తుంది

కలకత్తా, అక్టోబర్ 14

తూర్పు బెంగాల్‌నుండి శరణార్థులు చాలఎక్కువగా వచ్చిపడటం వలన పశ్చిమబెంగాల్ ప్రభుత్వం దినమునకు 10 వేల మంది కాందిశీకులకు వసతికల్పించవలసి వస్తున్నది.

నిన్న ఉదయం కాందిశీకులతో నిండిన రెండు రైలుబండ్లు కలకత్తా చేరుకొన్నవి. వారు టికెట్ క్యాంపులకువెళ్ళడానికి ఎదురుచూస్తున్నారు.

బీహార్‌కు పంపించాలని నిర్ణయించబడిన 15 వేల కాందిశీకులకు వసతి కల్పించడానికి ఏర్పాట్లు చేయడానికి తమకు అధికం 10 రోజుల గడువు యివ్వాలని బీహారుప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కేంద్ర పునరుద్ధరణ మంత్రివర్గం పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి యిచ్చే రిలీఫ్‌పైకం నెలకు 20 వేల మంది 25 వేల రూపాయిలకు పెంచింది- (యు- పి. ఐ.)

ఆదర్శ గ్రామాయైన గ్రామం

బొంబాయి, అక్టోబరు 15

సబరకాంఠా జిల్లా మడోసా తాలూకాలోని ఆంటివగా గ్రామ ప్రజలు కమ్యూనిటీ ప్రాజక్టుల పని ప్రారంభించక పూర్వమే ఇతరుల సహాయాన్ని ఆశించకుండా గ్రామీణాభివృద్ధిని సాధించి ఇతరులకు ఆదర్శప్రాయులయినారు.

ఈ గ్రామస్థులు భూములకు కలవ పారుదలనూ గ్రామ సదుపాయాలు గా సేకరించి పాఠశాలనునిర్మించారు. ఏబదిమందల అడుగు రోడ్డును కట్టారు.

మల్టీ పాయింట్ అమ్మకంపన్ను

బొంబాయి ముఖ్యమంత్రి
సమర్థన

అహమదాబాద్, అక్టోబరు 15

బొంబాయి ముఖ్యమంత్రి మొరార్జీదేశాయి నేడు అహమదాబాద్‌లో మాట్లాడుతూ మల్టీపాయింట్ సేల్సు టాక్సును సమర్థించాడు. ఇది అన్ని విధాలా తగునని అన్నారు.

మల్టీపాయింట్ సేల్సుటాక్సుపై మాట్లాడుతూ దీనివల్ల వ్యాపార వాణిజ్యాదులు ఏమాత్రం దెబ్బ తినవని దీనివల్ల చిన్న వ్యాపారస్తులకు ఎట్టి ఇబ్బందులు కలుగకుండా చూడబడగలదని సూచించారు. దీనివల్ల బీద ప్రజలకు ఏమైనా నష్టంకలుగుతే విచారింపగలవని అవసరమైతే అట్టి పరిస్థితిలో తమ సమస్యను శాసనసభలో నిర్ణయించుకుంటామని అన్నాడు. (యు. పి. ఐ.)

ఉభయ దేశాల మంత్రుల సమావేశం

పాకిస్తాన్ మంత్రి సూచన

ఢాకా, అక్టోబరు 16

మైనారిటీ వ్యవహారాల పాకిస్థాన్ స్టేట్ మంత్రి మిస్టర్ అబీ జుద్దీన్ సరహద్దు ప్రాంతాలలో కమిష్టి పర్యటన జరపడానికి తన అంగీకారాన్ని, సూచనలు భారత మైనారిటీ వ్యవహారాల మంత్రి శ్రీ సి- డి- విశ్వాస్‌కు తెలియజేసినట్లు తెలుస్తున్నది. ఆయన భారత మంత్రిని త్వరలో ఢాకాలో కలవవలసిందన ఆహ్వానిస్తాడని తెలుస్తున్నది. (యు.పి.ఐ.)

నాగారంలో గ్రామంలో కలరా

హయిద్రాబాదు, అక్టో 14

నూర్యాపేట తాలూకా నాగార్జునగారంలోని ఒక వీధిలో అకస్మాత్తుగా కలరా వ్యాపించినట్లు సమాచారం చేరగానే, హయిద్రాబాద్ నల్లగొండజిల్లాలోనుండి ఆరోగ్య శాఖోద్యోగులు వెంటనే ఆ ప్రదేశానికి వెళ్ళారు. ఉద్యోగులు వెంటనే తమ కర్యలు తీసుకొని అంటువ్యాధిని అరికట్టారు. ఇప్పుడు ఆ గ్రామంలో కొత్తగా ఎవరికీ కలరా సోకలేదు. ఇతర పరిసర గ్రామాలకుకూడా ఈ వ్యాధి వ్యాపించలేదు. ఈగ్రామంలో కలరావ్యాధి తగిలిన వారి సంఖ్య 33, మరణించినవారి సంఖ్య 18.

కురుమవిద్యార్థి వసతి గృహం

హయిదరాబాద్, అక్టోబరు 15

నిన్నటి రోజున సాయంత్రము 6 గంటలకు హాస్టలు ఉపసంఘ సమావేశము శ్రీచిట్టము శ్రీశైలము గారిఅధ్యక్షతలో జరిగెను.

ఉదారమహాశయులును, కళాభిమానులైన, శ్రీ దర్గ బాలయ్యగారు సంఘముయొక్క ప్రస్తుత ఆర్థికపరిస్థితులను పరిశీలించుచు వసతిగృహములోని విద్యార్థులందరికీ దీపావళి మొదలు ఒక సంవత్సరము వరకూ హాస్టలుకుపలచూ బియ్యమును దానముగా ఇచ్చుటకు అంగీకరించిరి.

తరువాత శ్రీ చిట్టము శ్రీశైలము గారు విద్యార్థులకు బోజనమునకు వలయు తదితర ఖర్చులను భరించుటకు ఒప్పుకొనిరి.

డాక్టరు డి. నారాయణస్వామి సీనియరు మెడికల్ ఆఫీసర్ దూదుబావి, హాస్టల్ విద్యార్థులకు వలయు చికిత్స సహాయము నీయుటకు అంగీకరించిరి.

శ్రీదర్గ బాలయ్యగారి ఉద్దేశానుసారముగా ఈ సంవత్సరము పాడుగుపు సంఘ సభ్యులెల్లరు విద్యార్థి వసతి గృహమును విజయవంతముగా నడుపుటకు చందాలు వసూలు చేయుటకు నిశ్చయించబడెను.

పదవీ వ్యామోహమునకు లోనుగాక పేరు ప్రతిష్టలు పాటించక కుల సేవనే మాధవసేవయనతలంచి కర్తవ్య నిర్వహణమునకై కంకణముకట్టుకొనిన వైనభ్యులకు సంఘపక్షమున కార్యదర్శిచే ధన్యవాదములిర్వబడెను

భారత సేవా సంఘం

గ్రామస్తులు సహకరించాలని
శ్రీ ఎం. ఆర్. కృష్ణ ప్రసంగం

సికింద్రాబాద్, అక్టోబర్ 16

లోతోడుంటలోని కొంకటాపురం గ్రామంలో శ్రీ ఎం. ఆర్. కృష్ణ, ఎం. పి. గారి అధ్యక్షతలో యిటీవల ఒక బహిరంగ సభ జరిగింది.

నిమ్నజాతుల సమాఖ్యకు చెందిన శ్రీ ఆర్. కె. ఇస్రితానాథం కంటోన్మెంటు ప్రాంతంలో నిరుద్యోగులవన ప్రజలు పడుతున్న యిబ్బందులను వివరించారు.

నిమ్నజాతిసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం ఆర్. కృష్ణ తన అధ్యక్షోపన్యాసంలో ప్రజలు జాతి అభివృద్ధికి కృషిచేసే భారత సేవాసంఘానికి సహాయం చేయాలని కోరారు.

ఈ సంస్థకు సభ్యులను చేర్చుకొనడానికి ఒక తాత్కాలిక కమిటీ స్థాపించబడింది. ఈ కమిటీ మొదటి నారే గ్రామస్తుల సౌకర్యార్థం ఒక గ్రంథాలయాన్ని స్థాపించడానికిఉద్యమించింది.

మలాన్ వ్యతిరేక ఉద్యమ వ్యాపన

జోహాన్సుబర్గు అక్టో 15

మలాన్ ప్రభుత్వ జాతి విద్వేష విధానం పట్ల సాంగంభంబడిన పాత్రిక నిరోధ ఉద్యమం బచూనాలాండ్ సరిహద్దుల వరకూ వ్యాపించినది. ఈ ఉద్యమం రోజు రోజుకూ విస్తృతమవుతున్నదే కాని తగ్గడం లేదు- డర్బన్‌లో సోమవారం వరకు 47 మంది శాసనోల్లంఘనం వల్ల అరెస్టు చేయబడినారు.

దొంగ నాణెముల తయారీ

అహమదాబాద్, అక్టో 15

ఉత్తరప్రదేశ్ లఖనీలోని ఒక కాండీకీపుల ఇంటిని గతరాత్రిపోలీస్ వారు సోదాచేసి దొంగనాణెములను తయారుచేసే ఒక యంత్రాన్ని ఆ విధంగా తయారుచేసిన వకిలీ నాణెములను పట్టుకున్నారు. ఈ ఇంటి యజమాని అరెస్టు చేయబడినాడు-

ప్రకటన

మెసెస్ జె. బి. ఏ. ప్రింటింగ్ ఇంక్స్ లి. బొంబాయి వారు మమ్మల్ని హైద్రాబాదు రాష్ట్రానికి టెరిటోరియల్ ఏజంట్లుగా నియమించారని తెలపడానికి సంతోషిస్తున్నాము.

పద్మ ట్రేడింగ్ ఏజన్సీస్
15, దుర్గాభవన్,
కింగ్స్‌వే, సికింద్రాబాదు.

హయిద్రాబాదు ప్రభుత్వం
టెక్స్‌టైల్ కమిషనర్ కార్యాలయం
హయిద్రాబాదు దక్కన్

ప్రకటన

ది. 3 అక్టోబర్ 1952

కాటన్ టెక్స్‌టైల్స్ (కంట్రోల్) ఆర్డరు 1948 ప్రకారం జారీ చేయబడిన నెం- 80- TEX- 1/48 (ii) ది- 2 ఆగస్టు 1948 కలక్టరు ప్రకటనను మరింత నిర్దేశపజేయబడిన అధికారాలను పురస్కరించుకొని, హయిద్రాబాదు స్టేటులో కాటన్ నూలుకు అత్యధిక టోకు, చిల్లరధరలు ఈ క్రిందివిధంగా వుండగలవు:-

(అ) భారతదేశంలోని మిల్లులచే తయారు చేయబడిన నూలుపట్టీలు 195 శేక తరువాతి టెక్స్ మార్కు కలదానికి, రూ. 100/-1- ఐ. జి. ఎక్స్‌మిల్ విలువకల నూలుకు అత్యధిక టోకుధర రూ- 126-9-0 హోలీ అవుతుంది. అంటే ప్రతి ఐ. జి. రూ- 1/-/- ఎక్స్‌మిల్ విలువకల నూలుకు హోలీరూ.1-4-3 కాగలదు.

(ఆ) భారతదేశమిల్లులలో తయారై, ఏప్రిలు 1951 తరువాత టెక్స్ మార్కు- పుండి, ఐ. జి. రూ. 100 /-/- ఎక్స్‌మిల్లు విలువకల నూలుకు అత్యధిక చిల్లర ధర ఐ. జి. రూ. 112-8-0 లకు సమానమైన హోలీ రూ. 131-4-0 లు శేక ప్రతి ఐ. జి. రూ. 1-0-0 ఎక్స్‌మిల్ విలువకల నూలుకు హోలీ రూ. 1-5-0 వుండకలదు.

(ఇ) ప్రస్తుతం అమ్మల్లో నున్నటువంటివీ, ఇకముందు అమ్మబడవట్టివీన్ని నూలు అమ్మకంపైన్ను, పేలు (అ), (ఆ) లలో తెలుపబడిన చేట్లకు పైగానే నూలు చేయ బడగలవు.

ఇరా:- ఈ ప్రకటనలో తెలుపబడిన ఎక్స్‌మిల్లుధర అంటే, కాలాను సారంగా, భారత ప్రభుత్వ టెక్స్‌టైల్ కమిషనరుచే ఆయా ప్రత్యేక కౌంటుకలనూలుపై నిర్దేశించబడి మూలిక ఎక్స్‌మిల్ ధరేకాని నూలుపై మార్కు-చేయబడిన ఎక్స్‌మిల్లుధర కాదు.

(సం) విఠల్ రావు 6_10_52
టెక్స్‌టైల్ కమిషనర్

దీపావళి పండుగకు ప్రత్యేక ఆకర్షణ
శాశ్వత సంతోషాన్నిచ్చే గొప్పసంగీత చిత్రం
తాన్‌సేన్ బైజుబావరాల సంగీత కళాపాట వాన్ని ప్రదర్శించే

ప్రకాష్ పిక్చర్స్ వారి

'బాయిజు -- -- బావరా'

తారాగణం:- భారత్‌భూషన్, మీనాకుమారి, సురేంద్ర, కుల్దీప్‌కౌర్.
డైరక్టర్:- విజయభట్
మ్యూజిక్: నౌషాద్. ఆర్ట్ డైరెక్షన్: కనూదేశాయి.
ప్రభాత్
కాచీగూడ, ఫోన్ నం 4543 హైద్రాబాదు.
నేడు 3 ఆటలు. పగలు 3_30 రా. 6-30, 9_30 లకు.
థియేటర్ ఆవరణలో 10 గంటల నుండి రెండింటి వరకు రూ. 1-12-0, 2-4-0, 3_6-0 తరగతులకు అడ్వాన్సు బుకింగ్
రాజశ్రీ విడుదల

దీపావళి అభినందనలు
శాండల్స్ రూ. 11-0-0 | పురుషులచెప్పులు(కాన్పూరు) రూ. 8-0-0
ఆగ్రాషూజ్ రూ. 8_0-0 | స్త్రీలచెప్పులు (కాన్పూరు) రూ. 5-0-0
గదగ్ చెప్పులు రూ. 5-0-0
సెంట్రల్ లెదర్ వర్క్స్
గాలీగూడా చమన్ — హయిద్రాబాద్ దక్కన్
(Saba)



ఆనందమయ దీపావళి
ఆగ్రాషూజ్ రూ. 8-0-0 | పురుషులచెప్పులు(కాన్పూరు) రూ.8-0-0
గదక్ చెప్పులు రూ. 5-0-0 | స్త్రీలచెప్పులు (కాన్పూరు) రూ. 5-0-0
శాండల్స్ రూ. 11-0-0
సిటీ షూ కార్నర్
కింగ్స్‌వే — సికింద్రాబాద్.
(SABA)



Edited, Printed and Published by N. Narothama Reddy, M.A., for the Golkonda Publications Ltd., at the Golkonda Press, Hyderabad (Dn).